# కరీంనగర్ వార్త



కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

ఆదివారం 16, ఏప్రిల్ 2023 | 16 పేజీలు


## చట్టాలపై అందరికీ అవగాహన ఉండాలి




16లో...

### రంజాన్ వేళలు

ఇఫ్తార్

సా॥ 06 : 35

సహర్

ఉ॥ 04 : 33



# పశువైద్య శిబిరాల్లో అవకతవకలు



**జగిత్యాల**

**బ్యూరో,ప్రభాతవార్త:** ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోని వ్యవసాయ రంగంలో ప్రధాన భూమిక పోషిస్తూ పశువులు ఆరోగ్యంగా ఉండటం కోసం వ్యవసాయ మార్కెట్ కమిటీల ఆధ్వర్యంలో పశువైద్య శిబిరాలు నిర్వహించడానికి ప్రభుత్వం కొంత డబ్బు కేటాయించింది. జగిత్యాల జిల్లాలో వైద్య శిబిరాలు నిర్వహించడానికి వ్యవసాయ మార్కెట్ కమిటీలకు 25 వేల చొప్పున డబ్బులు కేటాయించింది. కాగా జగిత్యాల జిల్లాలో జగిత్యాల డివిజన్‌లో మోరపల్లి, ధర్మపురి మండలంలో, సారంగాపూర్ మండలంలో పాటు గొల్లపల్లి మండలం తదితర ప్రాంతాలతో పాటు మెట్‌పల్లి డివిజన్‌లో పశు వైద్య శిబిరాలు నిర్వహించినారు.

- వైద్య శిబిరాల్లో పశువులకు ఏఎంసి మందులు కొనుగోలు చేయని వైనం
- ప్రాథమిక పశువైద్య కేంద్రాల్లోని మందులే వైద్య శిబిరాల్లో వాడకం
- వైద్య శిబిరాల్లో రైతులకు పూర్తి స్థాయిలో అందజేయని మందులు
- ప్రభుత్వ సొమ్ము అధికారుల చేతివాటం

2 లో..




# చట్టం ఎవరికి చుట్టం కాదు

- తప్పు చేసిన వారికి ప్రజాక్షేత్రంలో శిక్ష తప్పదు
- అక్రమంగా సంపాదించిన డబ్బుతోనే దేశంలో రాజకీయాలు
- హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్

16 లో..

**హుజూరాబాద్, ప్రభాతవార్త:** చట్టం ఎవరికి చుట్టం కాదని, తప్పు చేసిన వారికి ప్రజాక్షేత్రంలో శిక్ష తప్పదని హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. శనివారం స్థానిక సబ్ జైల్‌లో చెల్పూర్ గ్రామ సర్పంచ్ నేరేళ్ళ మహేందర్‌గౌడ్‌ను ఆయన కలిశారు.



# వీధి విక్రయ జోన్లను త్వరితగతిన పూర్తి చేయాలి

16లో...

- సోషల్ మీడియాలో వచ్చే ప్రకటనలు చూసి మోసపోవద్దు
- సైబర్ నేరాలకు గురైతే 1930, డయల్ 100కు కాల్ చేయాలి
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

2లో...

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**సిరిసిల్ల, ప్రభాతవార్త :** సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సోషల్ మీడియా వచ్చే ప్రకటనలు చూసి మోసపోవద్దని, ఆధునిక సాంకేతిక కాలంలో అందుబాటులోకి వస్తున్న కొత్త సాంకేతికత పరిజ్ఞానం మరియు పరికరాల వల్ల సైబర్ నేరాల శాతం పెరుగుతుందని, వివిధ రకాల అవసరాలకు అనుగుణంగా సాంకేతిక పరికరాలు ఉపయోగించక తప్పదని, కానీ అదే సమయంలో ప్రజలు సైబర్ నేరాల గురించి అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు.







# పశువైద్య శిబిరాల్లో అవకతవకలు

మొదటి పేజి తురువాయి..

కానీ ఈ వైద్య శిబిరాలలో మందులు, భోజనం, టెంటు, మైక్ సౌండ్ తదితర అవసరాలకు ప్రభుత్వం వ్యవసాయ మార్కెట్‌కు కేటాయించిన 25 వేలు రూపాయలు వాడుకోని అవసరమైన పశువులకు సంబంధించిన మందులు రైతులకు అందజేయాల్సి ఉంటుంది.కానీ పశువైద్య శిబిరాలలో మందులు కొనుగోలు చేయకా మండల ప్రాథమిక పశువైద్య కేంద్రాల నుండి మందులు సరఫరా చేసి పశువులకు చికిత్సలు చేసినట్లు సమాచారం.ప్రభుత్వం సొమ్మును అధికారులు చేతివాటం అయినట్లు పలువురు ఆరోపిస్తున్నారు.ఈ పశు వైద్య శిబిరాలు జిల్లా మార్కెటింగ్ అధికారి ఎఎంసి ఆధ్వర్యంలో ఏఏ ప్రాంతాల్లో నిర్వహించాల్సి ఉంటుందని నిర్ణయం తీసుకొని ఆయా ప్రాంతాలలో నాలుగు రోజుల ముందుగానే సమాచారం అందజేయాలి.అలా కాకుండా అకస్మాత్తుగా పశువైద్య శిబిరాలు నిర్వహించడంతో రైతులకు,గొర్ల కాపరులకు సమాచారం లేకుండానే నిర్వహించినట్లు సమాచారం.మార్కెట్ కమిటీ,మండల పశువైద్య అధికారులు,కొన్ని గ్రామాలలో పశువైద్య శిబిరాలు నామమాత్రంగానే నిర్వహించగా శిబిరానికి వచ్చిన పశువులకు మందులు మండల ప్రాథమిక పశువైద్య కేంద్రాల నుండే సరఫరా చేసి చికిత్సలు చేసినట్లు సమాచారం.వ్యవసాయ మార్కెట్‌కు వైద్య శిబిరాల నిమిత్తం రూ.25 వేలు అందజేయగా ఆ డబ్బులను ఖర్చుపెట్టక అధికారులు చేతివాటం అయినట్లు సమాచారం.కాగా తూతూ మంత్రంగా పశువైద్య శిబిరాలు నిర్వహించి పశువులకు చికిత్సలు చేసి మందులు రైతులకు అందజేయాల్సి ఉండగా,పశు వైద్య కేంద్రాల నుండి తెచ్చిన కొన్ని మందుల తోనే పశువులకు చికిత్సలు నిర్వహించి పశువులకు నామమాత్రపు చికిత్సలు నిర్వహించినట్లు పలువురు ఆరోపిస్తున్నారు.పశువులకు గొర్రెలకు,మేకలకు పూర్తి స్థాయిలో వైద్యం చేయకనే అవసరం ఉన్న మందులు అందజేయలేదని గొర్ల కాపరులు,రైతులు పేర్కొంటున్నారు.పశువైద్య శిబిరాల కోసం ప్రభుత్వం ఎఎంసి మార్కెట్‌కు డబ్బులు అందజేయగా, సంబంధిత అధికారులు ఆ డబ్బులను పక్క దారి పట్టించడం పట్ల రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.పశు వైద్య శిబిరాలు మందుల కొనుగోలు, భోజనం, ఇతర అవసరాలకు ఖర్చు చేయాల్సిన డబ్బులు ప్రక్కదారి పట్టించిన సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

### ప్రభుత్వం అందజేసే డబ్బులు వైద్య శిబిరాలకే ఖర్చుపెట్టాలి
### గోపాల కృష్ణమూర్తి ,జిల్లా పశువైద్య అధికారి,జగిత్యాల



ప్రభుత్వం పశువైద్య శిబిరాలు నిర్వహించాలని వ్యవసాయ మార్కెట్‌కు రూ.25 వేలను అందజేసిందని,ఆ డబ్బులు పశువులకు మందుల కొనుగోలు,భోజన సౌకర్య నిమిత్తం,ఇతర అవసరాలకు వాడుకోవాల్సి ఉంటుందని,అంతే కాకుండా రైతులకు అవసరమైన మందులు ఇవ్వాల్సి ఉంటుందన్నారు.ఈ డబ్బులను వైద్య శిబిరాలకు ఖర్చు చేయడంలో మార్కెట్ అధికారి ఎఎంసిలకు మాత్రమే అధికారం ఉంటుందని ఇందులో జిల్లా పశువైద్యాధికారికి బిల్లులు పెట్టడం కానీ,సంతకం పెట్టి మంజూరు చేయడం కానీ ఎలాంటి భాధ్యత మాకు లేదని పేర్కొన్నారు.

# సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి


మొదటి పేజీ తురువాయి..

సైబర్ నేరగాళ్లు ఆశ, భయం అనే రెండు అంశాల మీద సైబర్ నేరస్తులు సైబర్ నేరాలు చేస్తున్నారని, నకిలీ లాటరీలు, నకిలీ ఉద్యోగ ప్రకటనలు, నకిలీ బ్యాంకు అకౌంట్ సమాచారం మరియు నకిలీ గిఫ్ట్ బాక్సులు, లోన్ యాప్ మొదలగు వంటి వాటి పేర్లతో సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేస్తున్నారని వీటిపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. మన వ్యక్తిగత సమాచారన్ని ఎప్పుడు సామాజిక మాధ్యమాలలో పంచుకోకూడదని, సైబర్ నేరగాళ్లు ఇలాంటి అవకాశాల కోసం వేచి చూస్తారు కావున ఫోన్లు వాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని, ఏదైనా సైబర్ క్రైమ్ జరిగిన వెంటనే 1930కి కాల్ చేస్తే మీరు పోగొట్టుకున్న డబ్బులను తిరిగి పొందేలా చేయవచ్చు అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఫేక్ వెబ్‌సైట్ నౌకరీ డాట్‌కామ్‌లో వివరాలు అప్లోడ్ చేయగా బాధితునికి గుర్తు తెలియని నెంబర్ నుంచి కాల్ చేసి హెచ్‌పి ఎంపెనీ నుంచి కాల్ చేస్తున్నామని మీరు సెలెక్ట్ అయ్యారని రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాలని చెప్పడంతో బాధితుడు 13 వేలు చెల్లించి మోసపోయాడని తెలిపారు. ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్ పరిధిలో బాధితుడు డిటిడిసి కొరియర్‌కు సంబంధించిన కస్టమర్ కేర్ నెంబర్‌ను గూగుల్‌లో సెర్చ్ చేయగా అది ఫేక్ నెంబర్ అని సైబర్ నేరస్తుడు ఒక లింగక్ బాధితునికి పంపించి ఐదు వేలు పేమెంట్ చేయాలని చెప్పగా బాధితుడు ఆ లింకు ద్వారా ఐదు వేలు పేమెంట్ చేయగా బ్యాంకుకు సంబంధించిన వివరాలు సైబర్ నేరస్తుడికి చెప్పడంతో 85వేలు మోసపోయినట్లు తెలిపారు. అలాగే సిరిసిల్ల టౌన్ పరిధిలో బాధితుడు టెలిగ్రామ్ యాప్‌లో వన్‌ప్లస్ మొబైల్‌కు సంబంధించి ఒక యాడ్ చూసి ఫోన్‌ని ఆఫర్ ద్వారా పొందవచ్చని ఆడ్వాన్స్, టాక్సెస్ చెల్లించమని బాధితుని వద్ద నుంచి పలు దఫాలుగా 80 వేలు కాజేసినట్లు వివరించారు. తంగపల్లిలో సైతం ఓ వ్యక్తి అమేజార్ కస్టమర్ కేర్ గురించి గూగుల్‌లో సెర్చ్ చేయగా సైబర్ నేరస్తుడు బాధితుని నుంచి 15 వేలు కాజేశాడని, వేములవాడ టౌన్ పరిధిలో ఇన్‌స్టాగ్రామ్ నుంచి గుర్తుతెలియని వ్యక్తి ఒక ఎస్ఎంఎస్ లింక్ వచ్చిందని లింక్ క్లిక్ చేస్తే టెలిగ్రామ్ కనెక్ట్ కాగా సైబర్ నేరస్తుడు చాట్ చేస్తూ కొంత అమౌంట్ పే చేస్తే ఒక టాస్క్ ఇచ్చి బాధితునికి ఎక్కువ మొత్తంలో అమౌంట్ పంపించి ఇలా టాస్కులు పెంచుకుంటూ పోయి చివరికి 5500 రూపాయల వరకు బాధితుడు నష్టపోయాడని పేర్కొన్నాడు. ఇలాంటి వాటిపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎలాంటి అనుమానాలు ఉన్నా వెంటనే 1930కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. వేలల్లో పెట్టుబడులు, లక్షల్లో లాభాలు అంటూ వచ్చే వాట్సాప్ మెసేజ్‌లు, టెలిగ్రామ్ ప్రకటనలు నమ్మవద్దన్నారు.

## మిషన్ భగీరథ మరమ్మత్తు పనులు వెంటనే చేపట్టండి
### నీటి సరఫరా అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే నరేందర్

**వరంగల్ ప్రభాతవార్త ఎప్రిల్ 15:**

నగరంలోని అండర్ రైల్వే గేట్ ప్రాంతంలోని పలు డివిజన్లో మిషన్ భగీరథ పైపులైను లీకేజీల వల్ల త్రాగునీరు సరఫరా సక్రమంగా జరగడం లేదని వచ్చిన ఫిర్యాదులపై తూర్పు ఎమ్మెలే నన్నపనేని నరేందర్ స్పందించారు. శాంతినగర్ ప్రజలు బత్తల సత్యం ఆధ్వర్యంలో పలువురు డివిజన్ వాసులు తూర్పు ఎమ్మెల్యే శివనగర్ లోని క్యాంపు కార్యాలయంలో కలిసి నగరపాలక సంస్థ నుంచి నీరు సక్రమంగా రావడం లేదని తాగునీరు గత 4 నెలల నుండి రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులను ఎదురు కుంటున్నారని వినతి పత్రం అందజేశారు. వేసవి కాలం నీటి ఎద్దడి తీవ్రంగా ఉన్నందున శివనగర్ లోని 34,35 డివిజన్లో మిషన్ భగీరథ పనులు పూర్తిచేసి తాగునీరు అందించాలని విజ్ఞప్తి చేయగా స్పందించిన ఎమ్మెల్యే నరేందర్ మరమ్మతులు వెంటనే చేపట్టి తాగునీరు సక్రమంగా అందించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా శివనగర్ పల్లవి ఆసుపత్రిలైన్, పద్మశాలి కళ్యాణ మండపం జంక్షన్, వాసవి లైన్, పద్మావతి ఫర్నిచర్ స్టేషన్ రోడ్ లైన్, మిషన్ భగీరథ నీరు రాకపోవడంతో డివిజన్ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పలుమార్లు అధికారులు దృష్టికి సమస్యను తీసుకెళ్లిన స్పందించకవడంతో డివిజన్ ప్రజలు సత్యం వెంకటేశ్వర్లు సురేష్ ఎమ్మెల్యే నన్నపని నరేందర్ కు నీటి సమస్యను పవిష్క రించమని వినతి పత్రం అందజేశారు ఎమ్మెల్యేను కలిసిన వారిలో డాక్టర్ ఆనంద్ బోక్రే, డాక్టర్ ఎస్ రవీందర్. వనమాల వెంకటేశ్వర్లు, చిదూరాల వేణు, క్రిష్ణమూర్తి, మది సురేష్ కుమార్, పుట్ట రవి. బత్తుల సత్యం శ్రీధర్ తదితరులు కలిసారు.



## డివిజన్ల వారీగా ఆత్మీయ సమ్మేళనానికి కార్యకర్తలకు ఆహ్వానం



**ప్రభాతవార్త-పోచమ్మ మైదాన్**

వరంగల్ తూర్పు శాసనభ్యులు నన్నపునేని నరేందర్ ఆదేశానుసారం 12,26 స్థానిక కార్పొరేటర్లు కావటి కవిత, బాలిన సురేష్ డివిజన్ల పరిధిలోని దేశాయ్‌పేట, గిర్మాజీపేట ప్రాంతాలకు చెందిన ముఖ్య కార్యకర్తలు ఇంటింటికి డివిజన్ టిఆర్ఎస్ సీనియర్ నాయకులతో కలిసి సోల రాజు గణపతి, వేణు, దండు దయాసాగర్, పులి సురేష్, పిండి శివ నివాసాలకు వెళ్లి వారి సమస్యలు అడిగి తెలుసుకొని ఆత్మీయ సమ్మేళనానికి హాజరుకావాలని ఆహ్వానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో 12వ డివిజన్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, 26వ డివిజన్ ఇంచార్జి బండారి రమేష్ గౌడ్, డివిజన్ అధ్యక్షుడు సోమరాతి విజయభారత్, శ్రీ దుర్గేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ ఎలకంటి సతీష్, ధర్మకర్త కూచన రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మా కొలువులు మాకు కావాలె
### నిరుద్యోగ మార్చ్‌కు కదిలిన కాషాయపు దండు





**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**

బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ శనివారం నిర్వహించిన నిరుద్యోగ మార్చ్ భారీ ర్యాలీకి వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గం బిజెపి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే ఎర్రబెల్లి ప్రదీప్‌రావు ఆధ్వర్యంలో ఓసిటీలోని తన క్యాంప్ ఆఫీసు నుండి దాదాపు 1000 మంది కార్యకర్తలు, పెద్ద ఎత్తున విద్యార్థులు కలిసి బయలుదేరి ర్యాలీని ఎర్రబెల్లి ప్రదీప్‌రావు జెండా ఊపి ప్రారంభించారు. ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజి వ్యవహారంపై ప్రభుత్వ వైఫల్యానికి నిరసనగా కాకతీయ యూనివర్సిటీ క్రాస్ రోడ్డు నుండి అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించడంతో పాటు బిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలపై ప్లకార్డులను ప్రదర్శిస్తూ, టీఎస్పీఎస్సీ పరీక్ష ప్రశ్న పత్రాల లీకేజీ వ్యవహారానికి సంబంధించి మంత్రి కేటీఆర్‌ను బర్తరఫ్ చేయాలని, హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, పరీక్షలు రాసి నష్టపోయిన ప్రతీ విద్యార్థికి లక్ష రూపాయల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీధర్, శ్రీనివాస్‌గౌడ్, డాక్టర్ వన్నాల వెంకట్రామణ, చింత సాంబమూర్తి, అల్లం నాగరాజు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల కిరణ్, ఓబీసీ మోర్చ వరంగల్ జిల్లా అధ్యక్షులు కందిమళ్ల మహేషన, మార్టిన్ లూథర్, మంద శ్రీనివాస్, మంతెన అమరీష్, ఉప్పల సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఫార్మసిస్ట్స్ అసోసియేషన్

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు శనివారం జన్మదినం సందర్భంగా తెలంగాణ గవర్నమెంట్ ఫార్మసిస్ట్స్ అసోసియేషన్ వైద్య ఆరోగ్య సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో కేక్ కట్ చేయించి గజమాల వేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిజిపిఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తిని సుదర్శన్‌గౌడ్, ఐక్యవేదిక సెంట్రల్ కోర్ కమిటీ మెంబర్ బానోతు నెహ్రూచంద్‌నాయక్, కే. వేణుగోపాల్, హన్మకొండ జిల్లా అధ్యక్షులు కందకట్ల శరత్‌బాబు, కార్యదర్శి వేణు నార్ల, ఏ.రమేష్, సునీల్‌జయంత్, వరంగల్ జిల్లా అధ్యక్షులు మృత్యుంజయరెడ్డి, కోశాధికారి ఏ.వెంకటరమణ, సతీషన, సుధారాణి, సృజన, సరళారాణి, అన్వేష్, శ్వేత, మమత, సునీతాదేవి, రాకేష్ పాల్గొన్నారు.

# తిమ్మాపూర్ మండలంలో దొంగల బీభత్సం

**-- వరుస చోరీలతో భయాందోళనలో ప్రజలు**

**-- పోలీస్ స్టేషన్ కు కూతవేటు దూరంలో ఉన్న శంకర్ హోమ్స్, శ్రీహోమ్స్‌లో దొంగతనాలు**

**-- సిసి కెమెరాల్లో దొంగల దృశ్యాలు రికార్డు**

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

తిమ్మాపూర్‌లో దొంగలు రెచ్చిపోతున్నారు. మూడు రోజుల వ్యవధిలో రెండు ఘటనలు వెలుగు చూశాయి. పోలీస్ స్టేషన్ కు కూతవేటు దూరంలోనే దొంగలు చోరీలకు పాల్పడడం చర్చనీయాంశమైంది. పోలీసులకు సవాల్ విసిరుతున్నట్లు స్థానికులు చర్చించుకుంటున్నారు. తాజాగా పోలీస్ స్టేషన్ కు వంద మీటర్ల దూరం కూడా లేని శంకర హోమ్స్, శ్రీ హోమ్స్‌లో శుక్రవారం రాత్రి దొంగలు బీభత్సం సృష్టించారు. నలుగురు వ్యక్తులు ఇల్లు ఇల్లు తిరిగినట్లు సిసి కెమెరాలలో రికార్డు అయింది. చేతిలో పెద్ద పెద్ద రాళ్ళు పెట్టుకుని వెంచర్‌లో తిరిగారు. శంకర్ హోమ్స్‌లోని నారాయణ రెడ్డి రిటైర్డ్ ఉద్యోగి పది రోజుల క్రితం హైదరాబాద్ కు వెళ్ళాడు. అతని సమీప బంధువు శనివారం ఉదయం మీ ఇంట్లో దొంగతనం జరిగిందని ఫోన్ చేయడంతో పోలీసులకు సమాచారం అందించాడు. అదే విధంగా శ్రీ హోమ్స్ వెంచర్‌లో నివాసం ఉంటున్న ప్రభుత్వ టీచర్ శైలజ మహబూబ్ నగర్‌లో విధులు నిర్వహిస్తుంది. తమ ఇంటిని ఒక పోర్షన్ ను అద్దెగిచ్చి మిగతా ఇంటిలో తాము వచ్చినప్పుడు ఉండేలా ఏర్పాటు చేసుకుంది. శనివారం ఉదయం కిరాయి ఉన్నవాళ్ళు ఇంటి తలుపు పగలగొట్టి ఉండడం చూసి ఓనర్ సమాచారం అందించగా స్థానికులు పోలీసులకు తెలిపారు. రెండు ఇండ్లలో ఎలాంటి డబ్బు, బంగారం లేకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. సంఘటన స్థలానికి క్లూస్ టీమ్ సిఐ ముద్దసాని శ్రీధర్, ఎస్ఐ ప్రమోద్ రెడ్డి చేరుకుని వివరాలు సేకరించారు. దొంగలను చూస్తే ప్రొఫెషనల్‌గా ఉన్నట్లు అంటున్నారు. రెండు రోజుల క్రితం రామకృష్ణ కాలనీలో దొంగలు పడి 15 తులాల బంగారు ఆభరణాలు చోరి జరిగింది. ఏది ఏమైనా మూడు రోజుల్లో వరుసగా మూడు దొంగతనాలు జరగడంతో ప్రజలు బెంబేలుత్తుతున్నారు. పోలీస్ స్టేషన్ కూత వేటు దూరంలో ఉన్న దొంగలు పడడంతో భయాందోళనకు గురవుతున్నారు.




## కులం పేరుతో దూషించిన వ్యక్తులపై కేసునమోదు

కరీంనగర్‌క్రైం, ప్రభాతవార్త :

మంగదార మండలం గట్టుబుత్కూరు గ్రామానికి చెందిన రామంచ మునిరాజు అనే వ్యక్తిని కులం పేరుతో కొందరు వ్యక్తులు దూషించారని కరీంనగర్ 1 టౌన్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు పోలీసులు విచారించి నిందితులపై కేసు నమోదు చేశారు. ఈ మేరకు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం .. పంతెం శ్రీనివాస్, కూన రవి, భాస్కరమోహన్, సుంకరి రవి, కచ్చకాయల బాలయ్య, కన్నయ్య, మెడని కనకయ్య అనే వ్యక్తులు రామంచ మునిరాజును కులం పేరుతో దూషించారని తగిన ఆధారాలతో నిర్ధారించి వీరిపై ఐపీసీ సెక్షన్ 447,427,506 ఆర్/డబ్ల్యూ 34 కింద, ఎస్సీ, సెక్షన్ 3(1) (ఆర్) (ఎస్), 3(2) (వీఏ) ఆఫ్ ఎస్సీ/ ఎస్టీస్ (పీవోఏ) అమెండ్‌మెంట్ యాక్ట్ -2015 కింద కేసు నమోదు చేయడం జరిగిందని పోలీసులు వెల్లడించారు.

# అనుమానాస్పద స్థితిలో యువకుడు





చందుర్తి, ప్రభాతవార్త : .

అనుమానాస్పద స్థితిలో ఓ యువకుడు మృతిచెందిన సంఘటనలో చందుర్తి మండలం లింగంపేట గ్రామంలో శనివారం తీవ్ర విషాదాన్ని నింపింది. మృతుని బంధువులు తెలిపిన వివరాల ప్రకారం లింగంపేటకు చెందిన బండారి శివ(19) అనే యువకుడు ఈ నెల 11న బోయినపల్లి మండలం కోరెం గ్రామంలో జరిగే బీరప్ప ఉత్సవాలకు తమ బంధువుల ఇంటికి వెళ్లాడు. అదే ఉత్సవాలలో తనను ప్రేమిస్తున్న ఓ యువతి ఫోటోలను సెల్‌ఫోన్‌లో చిత్రీకరించగా యఉవతి బంధువుల తరపున యువకులు శివ వద్ద ఉన్న సెల్‌ఫోన్ లాక్కొని వాటిని డిలీట్ చేసి శివను కొట్టినట్లు సమాచారం. దీంతో బుధవారం జరిగిన ఉత్సవాలకు వెళ్లి వస్తున్న సమయంలో మార్గ మధ్యలో ద్విచక్రవాహనంపై నఉండి కిందపడి ఉన్నట్లు గుర్తించినట్లు తెలిసింది. అయితే మృతుని తండ్రి శ్రీనివాస్ తన కుమారునిపై దాడిచేయడంతో ద్విచక్ర వాహనంపై నుండి కిందపడి గాయాలపాలై వ్ృ తి చె ం ది న ట్లు బోయినపల్లి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. కాగా మృతుడు శివ మండలంలోని ఎన్గల్‌కు చెందిన ఓ యువతితో రెండేళ్లుగా ప్రేమ వ్యవహారం కొనసాగుతున్నట్లు తెలిసింది. యఉవతి పెళ్లి చేసుకుంటానని యువకుడు గతేడాది ప్రపోజ్ చేయగా అందుకు యువతి తండ్రి నిరాకరించినట్లు తెలిసింది. దీంతో యువకునిపై ప్రేమికురాలి కుటుంబ సభ్యులు కక్ష పెంచుకున్నారని ప్రచారం జరుగుతోంది. కోరెం గ్రామంలో జరిగే బీరప్ప ఉత్సవాలకు యువతి కూడా మంగళవారం తమ బంధువుల ఇంటికి వెళ్లగా అకనకడే యువతి కుటుంబ సభ్యులు పథకం ప్రకారం ప్లాన్ వేసి హతమార్చారని యువకుని బంధువులు, కుటుంబ సభ్యులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై పోలీసులు అనుమానాస్పద మరణంగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు తెలిసింది.

## వరద కాలువ నీటి మళ్ళింపునకు పైప్ లైన్ మార్గం పనులు ప్రారంభం



మల్యాల, ప్రభాత వార్త:

ప్రముఖ పుణ్యక్షేత్రం ఆంజనేయ స్వామి ఆలయంకు శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి అడుగులు పడుతున్నాయి. ఈ మేరకు కొండపైన నీటి వనరుల సమస్య ఉత్పన్నం కాకుండా కొండ కింద సంతోళ్ళ లొద్ది వరకు రూ. 9.37 లక్షల వ్యయంతో వరద కాలువ 81 కిలోమీటర్ రాయి నుండి 1.8 కి.మీ వరకు నీటిని మళ్ళించేందుకు గాను శనివారం ఇరిగేషన్ అధికారులు ప్రజా ప్రతినిధులతో కలిసి పైప్‌లైన్ నిర్మాణానికి భూమి చదునుకై జెసిబితో పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మల్యాల జడ్‌పిటిసి కొండపలకల రామ్‌మోహన్ రావు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు మిట్టపల్లి సుదర్శన్, ముత్యంపేట సర్పంచ్ బద్దం తిరుపతి రెడ్డి, ఇరిగేషన్ ఈఈ సుధా కిరణ్, డిఈ తిరుపతి పాల్గొన్నారు.

# యువకులను చితకబాదిన ఎస్ఐ

**-ఆధార్ కార్డు తీసుకుని రమ్మని దాడి**

కరీంనగర్ క్రైం ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా కేంద్రంలోని టూ టౌన్ ఎస్ఐ ఆవుల తిరుపతి వ్యవహరించిన తీరు శనివారం వివాదాస్పదమైంది. ఆయన పనిచేసిన ప్రతి చోట వివాదాల పాలు అవుతూనే ఉన్నారు. అయితే ఇటీవల కాలంలో కరీంనగర్ టూ టౌన్ పోలీసు స్టేషన్‌కు ఎస్ఐగా బదిలీపై వచ్చారు. బాధ్యతలు చేపట్టారో లేదో ఓ కేసు విషయంలో యువకులను విచక్షణ రహితంగా బాదినట్లు తెలుస్తోంది. బాధితుల కథనం ప్రకారం ఈనెల 10న తమ స్నేహితుడు ఆత్మహత్య చేసుకుని బలవ న్మరణానికి ప్పాలడ్డాడని, దీంతో హరీష్, రాజ్‌కుమార్, అనిల్, విజయ్, సిద్దు, రాజులు కరీంనగర్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి వెళ్లారు. గతంలో జరిగిన ఓ విషయమై అనిల్ అనే





యువకుడిపై కొంత మంది దాడి చేశారు. దీంతో ఇరువర్గాల యువకులు పరస్పరం దాడి చేసి కొట్టుకున్నారు. ఈ విషయమై అవతలి వ్యక్తులు మరుసటి రోజు ఉదయం కరీంనగర్ టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

**ఆధార్‌కార్డులు తెచ్చిన చితకబాదాడు ..**

ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు శుక్రవారం హరీష్, రాజ్‌కుమార్, అనిల్, విజయ్, సిద్దు, రాజులపై దాడి ఘటనలో తమపై పోలీసు కేసు నమోదు అయ్యింది. ఆధార్‌కార్డులు తీసుకుని పోలీసు స్టేషన్‌కు రావాల్సిందిగా ఫోన్ ద్వారా తెలిపారు. శనివారం ఉదయం సదరు యుకవులు కరీంనగర్ టూ టౌన్ పోలీసు స్టేషన్‌కు వెళ్ళారు. పోలీసు స్టేషన్‌కు రమ్మని ఫోన్ వచ్చిందని తెలపడంతో ఎస్సై తిరుపతిని కలవాలని అక్కడ ఉన్న సిబ్బంది సూచించారు. ఎస్సై ను కలిసేందుకు గదిలోకి వెళ్ళిన యువకులను విచక్షణ రహితంగా చితకబాది, అసభ్య పదజాలంతో దాదాపు గంట పాటు తమపై దాడి చేసినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై టూ టౌన్ పోలీసులను వివరణ కోరేందుకు ప్రయత్నించిన స్పందించకపోవడం విశేషం.

## రోగికి రక్తదానం చేసి ఆదుకున్న యువకుడు

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండల కేంద్రానికి చెందిన వర్షిని (18) అనే యువతి రక్తహీనత సమస్యతో బాధపడుతూ జగిత్యాలలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేరింది. వైద్యులు ఓ పాజిటివ్ రక్తం అత్యవసరమని తెలపడంతో ఆమె కుటుంబ సభ్యులు మల్యాలలోని చిరంజీవి అభిమాన సంఘం అధ్యక్షులు రామాంజనేయులు ను ఆశ్రయించారు. దీంతో ఆయన మల్యాలకు చెందిన గుండేటి సంతష్ అనే యువకుడికి పరిస్థితిని గురించి రక్తదానం చేయడానికి ఒప్పించాడు. దీంతో శనివారం రోజు సదరు యువకుడు సంతోష్ జగిత్యాల వెళ్ళి ఆసుపత్రిలో రక్తదానం చేసి ఆదుకున్నాడని చిరంజీవి అభిమాన సంఘం అధ్యక్షులు రామాంజనేయులు తెలిపారు.

## సమ్మె నోటీసు ఇచ్చిన పంచాయతీ కార్యదర్శులు

పాలకుర్తి, ప్రభాతవార్త.

మండలంలో పని చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు శనివారం సమ్మె నోటీసు ఇచ్చారు. గత నాలుగు సంవత్సరాల నుంచి తాము జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా విధులు నిర్వహిస్తున్నామని, తమ ప్రొహిబిషన్ పిరీయడ్ కూడా పూర్తయ్యిందని, అయినా గానీ ముఖ్యమంత్రి కెసిఆర్ నిండు అసెంబ్లీలో రెగ్యూలరైజ్ చేస్తానని ఇచ్చిన వాగ్ధానం అమలుకు నోచుకోవడం లేదని పంచాయతీ కార్యదర్శులు తమ సమ్మె నోటీసులో పేర్కొన్నారు. ఎంపిడిఓ జి.లలితను కలిసి తమ సమె ్మ నోటీసును అందజేశారు. ఈ నెల 28వ తారీఖు నుంచి ప్రభుత్వం తమను రెగ్యూలరైజ్ చేయని పక్షంలో తాము సమ్మె బాట పట్టక తప్పదని వారు తమ వినతి పత్రం పేర్కొన్నారు. సమ్మె నోటీసు ఇచ్చిన వారిలో జూనియర్ పంచాయతీ కార్యదర్శుల అసోసియేషన్ నాయకులు రాం కిషోర్, శ్రీనివాస్, నరేష్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.



## జమ్మికుంట సిఐ రమేష్ ను సన్మానించిన నంది అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్ (ప్రభు)

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట నూతన సిఐగా బాధ్యతలు స్వీకరించిన బర్పాటి రమేష్ ను శనివారం నంది అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్ (ప్రభు) మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి యువజన విభాగం హుజురాబాద్ నియోజకవర్గం నాయకులు అంబాల రాజు, మహేంద్ర, మేదర సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మదిర రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఫోటో గ్రాఫర్ల ప్లీనరీని విజయవంతం చేయండి

### - జిల్లా ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రెడ్డి భాస్కర్, పోగుల విజయ్‌కుమార్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



తెలంగాణ రాష్ట్ర ఫోటో, వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 18న హైదరాబాద్‌లోని శిల్ప కళా వేదికలో నిర్వహించే ఫొటో గ్రాఫర్ల ప్లీనరీని విజయవంతం చేయాలని జిల్లా ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రెడ్డి భాస్కర్, పోగుల విజయ్‌కుమార్‌లు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక సిరి పంక్షన్ హాల్‌లో పెద్దపల్లి జిల్లా ఫోటో, వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం జిల్లా స్థాయి కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ప్లీనరీ పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సమావేశాల్లో ఫోటోగ్రాఫర్ల సమస్యలపై చర్చించి పలు తీర్మానాలు చేయడం జరుగుతుందని అన్నారు. జిల్లాలోని రాష్ట్ర అసోసియేషన్ శాశ్వత సభ్యులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, పట్టణ, మండల అసోసియేషన్ల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కోశాధికారులు అధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి, పెద్దపల్లి మండల అధ్యక్షులు వనపర్తి శ్రీనివాస్, జిల్లా గౌరవ సలహాదారులు పల్లెర్ల ఉదయ్, తూర్పాటి జగన్, కుర్మ రమేష్‌బాబు, తాత రాజు, మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డివిఆర్ తులసి, మహిళా విభాగం జిల్లా ఇన్‌చార్జి రోజా రాణి, అన్ని మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, కోశా ధికారులతోపాటు జిల్లా కార్యవర్గ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

మోతె, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:



ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులుయాదవ్, జిల్లా నాయకులు ఏలూరి వెంకటేశ్వరరావు, సొసైటీ చైర్మన్ కొండపల్లి వెంకటరెడ్డి అన్నారు. శనివారం సిరికొండ పీఏసీఎస్‌సీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చిన ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మద్ది మధుసూదన్‌రెడ్డి, ఎంపీటీసీలు పోరం అధ్యక్షులు కాంపాటి వెంకన్న, సీఈఓ అనంతరెడ్డి, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు రైతులు పాల్గొన్నారు.

## పండుగలు మతసామరస్యానికి ప్రతీకలు

చిట్యాల రూరల్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త



పండుగలు మతసామరస్యానికి ప్రతీకన టిడిపి మాజీ మండల అధ్యక్షుడు మహ్మద్ జహంగీర్, మాజీ వార్డు సభ్యురాలు మహ్మద్ ఫాతిమా బేగం అన్నారు. పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఉపవాస దీక్షలు చేస్తున్న ముస్లిం సోదరులకు చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామానికి చెందిన జహంగీర్ కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లోని తన నివాసంలో శుక్రవారం సాయంత్రం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వమత సారాంశం ఒక్కటేనని మనుషులంతా సోదరభావంతో మెలగాలన్నారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ జాహేద్, షాహేద్, ఆసిఫ్, షాహీన్, సత్యనారాయణగౌడ్, శివలింగం, అఫ్జల్, రియాజ్, యాకూబ్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు ప్రమాద భీమా చెక్కు అందజేసిన మున్సిపల్ కమీషనర్

జమ్మికుంట, ప్రభాత వార్త:



ది గాయత్రి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు, జమ్మికుంట శాఖలో ఖాతాదారుడైన వంతాటి శ్రీనివాస్ ప్రమాదవశాత్తు మృతి చెందగా మృతుని కుటుంబ సభ్యులకు 1 లక్ష రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. మృతునికి ది గాయత్రి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ యందు గల గాయత్రి నిర్భయ సేవింగ్ ఖాతాపై గల ప్రమాద భీమా సౌకర్యం ద్వారా అతని భార్య వంతాటి అరుణకు 1 లక్ష రూపాయల చెక్కును జమ్మికుంట మున్సిపల్ కమీషనర్ బి్రు శ్రీనివాస్, బ్రాంచ్ మేనేజర్ ఒడ్డుల మహేందర్ ల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా జమ్మికుంట మున్సిపల్ కమీషనర్ బి్రు శ్రీనివాస్ మాట్లాడుతూ.... ఖాతాదారులకు కనీస డిపాజిట్ తోనే ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తూ పేద, మధ్య తరగతి వినియోగదారులకు ప్రమాద భీమా కల్పిస్తూ వారికి అండగా ఉంటుందని హర్షం వ్యక్తం చేశారు. గాయత్రి బ్యాంక్ వినియోదారుల ఆర్థిక ప్రగతికి సహకారం అందిస్తుందని అభినందించారు. 24 గంటలు ఏటిఎం లలో నగదు అందుబాటులో ఉంచడం ద్వారా జమ్మికుంట పరిసర ప్రాంత ప్రజల నగదు అవసరాలను తీరుస్తుందని అన్నారు. అనంతరం బ్రాంచ్ మేనేజర్ ఒడ్డుల మహేందర్ మాట్లాడుతూ.... వినియోగదారులకు మైక్రో ఏటిఎం, ఎసిపిఎస్ సేవల ద్వారా వినియోగదారులకు చెల్లింపులు చేయడం జరుగుతుందని తక్కువ వడ్డీకే బంగారు అభరణాలపై గ్రాముకు అత్యధికంగా రూ. 4 వేలతో ఋణాలను కూడా అందిస్తున్నారని తెలిపారు. జమ్మికుంట పరిసర గ్రామాలలో 18 బ్యాంకింగ్ కరస్పాండెంట్లను నియమించారని, తద్వారా పెన్షనర్లు ఇతర ఖాతాదారులు బ్యాంకింగ్ కరస్పాండెంట్ల వద్ద బ్యాంక్ లావాదేవీలను నిర్వహించుకోవచ్చని తెలిపారు. సేవింగ్ ఖాతాలు ప్రారంభించుటకు కావాల్సిన ఫోటో జిరాక్స్ ను బ్యాంక్ యందే ఉచితంగా అందిస్తున్నామని, వ్యాపారస్థులకు వ్యాపార వృద్ధికై ఋణాలను అందిస్తున్నామని వినియోగదారులు ఇట్టి సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## మండల కాంగ్రెస్ అధ్యక్షుని నియామకం ఎన్నడు ?

పాలకుర్తి, ప్రభాతవార్త.

పాలకుర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షుని నియామకం ఎన్నడని కార్యకర్తలు ఎదురు చూస్తున్నారు. రామగుండం నియోజక వర్గానికి పాలకుర్తి మండలం గుండెకాయ వంటిది. 19 గ్రామ పంచాయతీలతో నియోజక వర్గంలో అతి పెద్ద మండలంగా పాలకుర్తి ఉంది. మొదటి నుంచి ఈ మండలంలో కాంగ్రెస్ పార్టీకి బలమైన పునాదులు ఉన్నాయి. పలువురు ప్రజా ప్రతినిధులు, జడ్పిటిసిలు, కాంగ్రెస్ పార్టీపై గెలిచిన సందర్భాలున్నాయి. ఎంతో మంది క్రియాశీలకమైన కార్యకర్తలు పాలకుర్తి మండలం లో కాంగ్రెస్ పార్టీకి ఉన్నారు. కానీ వీరందరిని సమనయం చేస్తూ పార్టీని నడిపించే మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లేకపోవడం పట్ల కార్యకర్తల్లో నిరాశ, నిస్పృహలు వ్యక్తం అవుతున్నాయి. ఒకవైపు ఎన్నికలు సమీపిస్తున్నప్పటికీ కార్యకర్తలందరిని ఒకతాటిపైకి తీసుకు వచ్చి పార్టీని బలోపేతం చేసేందుకు నాయకులు లేకపోవడంతో ఎవరికి వారే యమునా తీరుగా వ్యవహరిస్తున్నారు. ఎవరూ కూడా బాధ్యతలు తలపై పెట్టుకోకుండా తప్పించుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఏదో తూతూ మంత్రంగా పార్టీ హైకమాండ్ ఆదేశాలను అడపదడపా నిర్వహించడం తప్పా పెద్దగా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు నాయకులు కరువయ్యారు. బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు ఉన్న మండల పార్టీ అధ్యక్షులు తమ తమ పార్టీల బలోపేతం కోసం శ్రమిస్తుండగా, కాంగ్రెస్ పార్టీకి మాత్రం ఇంకా మండల అధ్యక్షుడు లేకపోవడం ఆలోచించదగ్గ విషయం. మరో రెండు రోజుల్లో సిఎల్‌పి లీడర్ మల్లు బట్టి విక్రమార్క నియోజక వర్గంలో అడుగు పెడుతున్న ఈ తరుణంలో కార్యకర్తలందరిని సమీకరించి ఆ పాదయాత్రను విజయవంతం చేయడం గానీ, బిఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడే నాయకత్వం లేకపోవడంపై కార్యకర్తల్లో అసంతృప్తి వ్యక్తం అవుతుంది.

## టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన గెల్లు శ్రీనివాస్ కు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

జమ్మికుంట, ప్రభాత వార్త:




తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా హైదరాబాద్ జల విహార్ లో శనివారం మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లు, ముఖ్య నేతల సమక్షంలో పదవి బాధ్యతలు స్వీకరించిన గెల్లు శ్రీనివాస్ యాదవ్ ను జమ్మికుంట ప్రజా ప్రతినిధులు, నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శాలువాలతో ఘనంగా సన్మానించారు. విద్యార్థి ఉద్యమ నేతకు మరోసారి గౌరవం కల్పించిన సిఎం కేసీఆర్ కి ధన్యవాదములు తెలిపారు. కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు బిఆర్ఎస్ పార్టీలో మంచి భవిష్యత్ ఉంటుందని బిఆర్ఎస్ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు రావు, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న కోటి, జమ్మికుంట ఎంపిపి దొడ్డే మమత ప్రసాద్, జమ్మికుంట జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం, పిఎసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, టిఆర్ఎస్ పార్టీసీనియర్ నాయకులు పొనగంటి మల్లయ్య, కౌన్సిలర్లు శ్రీపతి నరేష్, బొంగోని వీరన్న, దేశిని రాధా సదానందం, ఎలగందుల స్వరూప, శ్రీహరి, పాతకాల రమేష్, పొనగంటి సారంగం, వైస్ ఎంపిపి తిరుపతి రావు, రైతు సమన్వయ సమితి జిల్లా మెంబర్ కసర్ల లింగారావు, జమ్మికుంట మండల సర్పంచులు, ఎంపిటిసిలు, బిఆర్ఎస్ నాయకులు మైస మహేందర్, ఒరుగంటి శ్యామ్ రావు, బండి రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అభాగ్యులకు అండగా తుమ్మనపల్లి

### -- పలువురి కుటుంబాలకు పరామర్శ

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, నుస్తులాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు అభాగ్యులకు అండగా నిలుస్తున్నాడు. మండలంలోని పొలంపల్లి, తిమ్మాపూర్ గ్రామాల్లో అనారోగ్యంతో బాధపడుతున్న మండపల్లి మల్లేష్, బొర్ర రమ కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారికి అన్ని రకాలుగా వెన్నంటి ఉంటానని ధైర్యం చెప్పి రూ. 10వేల చెక్కును మల్లేశం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పొలంపల్లి ఎంపిటిసి బండారి రమేష్, గ్రామస్తులు శీనన్న యువసేన సభ్యులు పాల్గొన్నారు.

-- టిబి పేషంట్ కు అండగా....

మండలంలోని బొర్ర రమ గత కొద్దిరోజులుగా టిబి వ్యాధితో బాధపడుతుంది. గత 10 సంవత్సరాల క్రితం భర్త కూడా అనారోగ్యంతో మృతి చెందగా ఇద్దరు కుమార్తెలు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. దీంతో విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, నుస్తులాపూర్ మాజీ సర్పంచ్ తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు శనివారం రమ కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం శీనన్న యువసేన ఆధ్వర్యంలో రమ కుమార్తెల చదువుల కోసం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రమ పరిస్థితి విషమంగా ఉందని, దాతలు ఎవరైనా ఉంటే ఆర్థికంగా సహాయం అందించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట శీనన్న యువసేన సభ్యులు ఉన్నారు.



జగిత్యాల వార్త

# జర్నలిస్టు పొన్నం శ్రీకాంత్‌కు ఘన నివాళి

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక ఎంపిడిఓ కార్యాలయం ఆవరణలోని అమరవీరుల స్థూపం వద్ద శనివారం టియుడబ్ల్యూజె ఐజెయు ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు బుర్ర సంపత్ గౌడ్ ఆధ్వర్యంలో రామగిరి మండల వార్త రిపోర్టర్ పొన్నం శ్రీకాంత్ గౌడ్‌కు రెండు నిమిషాలు మౌనం పాటించి తన ఆత్మకు శాంతి చేకూరాలని ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ పాత్రికేయుల జీవితాలు ఎంతో విలువైనవని అన్నారు. అదేవిధంగా సమాజాన్ని మేలు కొలుపు దిశగా ప్రయత్నిస్తున్నారని, ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉండి ఎన్నో శ్రమలకోర్చి సమాజంలో నిత్యం జరిగే అన్యాయాలను ప్రజలకు చేరవేస్తూ విధులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. పాత్రికేయులు ఏవైనా



సమస్యలుంటే జిల్లా యూనియన్ నాయకుల దృష్టికి తీసుకు వచ్చి సమస్యలు పరిష్కరించు కోవాలని, రాజకీయ నాయకుల వేధింపులు, ఇతర అధికారుల వేధింపులకు గానీ అధైర్య పడకుండా ధైర్యంతో ముందుకు సాగాలని సూచించారు. శ్రీకాంత్ గౌడ్ మృతికి కారకులైన ప్రతీ ఒక్కరిని పోలీసు అధికారులు నిష్పక్షపాతిగా విచారణ జరిపి చట్ట పరంగా వారికి శిక్ష పడేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సెల్ మెంబర్ టికె.శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు నారాయణదాసు అశోక్, జిల్లా సంయుక్త కార్యదర్శి కొమురవెల్లి భాస్కర్, అడ్డగుంట రాజేందర్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆరెల్లి మల్లేష్, పులిపాక రామక్రిష్ణ, లింగమూర్తి యాదవ్, వీరమల్ల విద్యా సాగర్ రావు, బెజ్జంకి నరేష్, ఆకుల రమేష్, ముఖేష్, కొమిరిశెట్టి శ్రీనివాస్, క్రిష్ణమూర్తి, నాగుల మల్యాల శివాచారి, గుడ్ల శ్రీనివాస్, బాలసాని వెంకటేశం, అమర్, ఎం.మల్లేష్, అనంత రెడ్డి, సిహెచ్.రవికుమార్, బిర్రు రంజిత్, ఆర్.కోటేశ్వర్, వి.రమేష్, ఆర్.మృత్యుంజయ, కె.చంద్రమౌళి తదితరులున్నారు.

## ఈనెల 16లోగా ఇంటర్,డిగ్రీ అర్హత పరీక్షలకై ధరఖాస్తులు

### ఆర్‌సివో గౌతమ్ కుమార్ రెడ్డి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే బిసి గురుకుల జూనియర్ కళాశాల,డిగ్రీ కళాశాలల్లో చేరేందుకు నిర్వహించే ఆర్జెసి సెట్,ఆర్డిసి సెట్‌కు ఏప్రిల్ 16 చివరి తేది అని ఆసక్తి కలిగిన విద్యార్థులు ధరఖాస్తు చేసుకోవాలని ఆర్‌సివో గౌతమ్ కుమార్ రెడ్డి కోరారు. శనివారం జగిత్యాలలో విడుదల చేసిన ప్రకటనలో రెసిడెన్షియల్ జూనియర్ కాలేజి సెట్,రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజ్ సెట్ ద్వారా విద్యార్థులకు కళాశాలలో 2022-23 ప్రవేశాలు కల్పిస్తారని జూనియర్ కళాశాలలో చేరేందుకు పదో తరగతి జూనియర్ కళాశాలలో చేరేందుకు పదో తరగతి అర్హత కాగా డిగ్రీ కళాశాలలో చేరేందుకు ఇంటర్ ఉత్తీర్ణులైన వారు అర్హులన్నారు.

## అంబరాన్ని అంటిన రవీంద్ర ప్లేస్కూల్ రంగోత్సవ్

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త:



జగి త్యాల పట్టణంలోని రవీంద్ర ప్లేస్కూల్‌లో ఘనంగా రంగోత్సవ్-2కె23 పేరిట వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల నిర్వాహకులు జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులకు కనువిందు చేసాయి. శివ తాండవం, ఆంజనేయ స్వామి కథ పౌరాణిక రూపం, విద్యార్థుల తల్లులు చేసిన నృత్యాలు, నర్సరీ పిల్లలు అమ్మపాట పైన వారి తల్లులతో చేసిన నృత్యాలు అలరించాయి. ముఖ్యంగా తండ్రి-తనయులు అనుబంధం పైన చేసిన నాటిక చూపరులను ఆలోచింపచేసింది. పాఠశాల నిర్వాహకులు సుమన్‌రావు, శ్రీధర్‌రావు, హరిచరణ్‌రావు, మౌనిక- హరి చరణ్‌రావు, రజిత, కిషన్ రాజుతో పాటు పోషకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా అంగన్వాడీ కేంద్రంలో అన్యువల్ డే సెలబ్రేషన్

గొల్లపల్లి,ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం గోవిందుపల్లి అంగన్వాడీ కేంద్రంలో అన్యువల్ డే సెలబ్రేషన్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ మమత పూర్వ ప్రాథమిక విద్య యొక్క ప్రాముఖ్యత గూర్చి తల్లులకు వివరించారు. మంచి అలవాట్లు, పరిసరాలు సంసిద్ధత, ఆటలు, పాటలు, కథలు, సృజనాత్మక కార్యక్రమాలు సాంస్కృతిక కార్యక్రమాలు పిల్లలతో చేపిచ్చి ప్రత్యక్షంగా తల్లులకు చూపించి వారికి దానియొక్క ప్రాముఖ్యత గురించి చెప్పడం జరిగింది. పిల్లల అభివృద్ధి పుస్తకం అసెస్మెంట్ కార్డ్స్ ఇవ్వడం జరిగింది. పిల్లల అభివృద్ధి పుస్తకంలో వారు చేసిన కార్యక్రమాలపై శారీరక సామాజిక వ్యక్తిగత భావోద్వేగ మేధో వికాసం, భాషాభివృద్ధి బడికి సంసిద్ధత అనే కార్యక్రమాలపై వారికి ఏప్రిల్ నెలలో ప్రోగ్రెస్ కార్డులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ మమత, అంగన్వాడీ టీచర్స్ సరోజన పిల్లులు, తల్లులు పాల్గొన్నారు.

## నటుడు పొలసాని వేణుకు కళాశ్రీ ఆత్మీయ సత్కారం

జగిత్యాల,ప్రభాతవార్త :



ప్రముఖ రంగస్థల నటుడు, సిని క్యారెక్టర్ నటుడు పొలసాని వేణుగోపాల్ రావు జగిత్యాలలో స్థానిక ధరూర్ క్యాంప్‌లో విరంచి వర్మ దర్శకత్వంలో టైగర్ జితేంధర్‌రెడ్డి బయోపిక్ సినిమా షూటింగ్ సందర్భంగా జగిత్యాలకు విచ్చేసిన సందర్భంగా పట్టణానికి చెందిన కళాశ్రీ ఆర్ట్ థియేటర్స్ అధినేత గుండేటి రాజు, బిజెపి రాష్ట్ర నాయకులు ముదుగంటి రవీంధర్‌రెడ్డి, భారత్ సురక్ష సమితి అధ్యక్షుడు ఎసిఎస్ రాజు ఆధ్వర్యంలో ఘనంగా శాలువ, బొకేతో సన్మానించారు. ఈ సందర్భంగా నటుడు, వేణుగోపాల్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లా సినిమా షూటింగ్‌లకు అనువైన ప్రదేశాలు ఉన్నాయని, ఇక్కడి ప్రజలు సినిమా నిర్మాణానికి సహకరిస్తున్నారని ఆశాభావాన్ని వ్యక్త పరిచారు. ఈ కార్యక్రమంలో భూసారపు శ్రీనివాస్‌గౌడ్, పాత్రికేయులు ఎల్లాల రాజేంధర్‌రెడ్డి, బెజ్జంకి సంపూర్ణ చారి, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నేత్రదాత మ్యాకల సదయ్య సంస్మరణ సభ

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలం మడక గ్రామానికి చెందిన నేత్రదాత మ్యాకల సదయ్య సంస్మరణ సభను సదాశయ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ భీష్మాచారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి కుటుంబ సభ్యులకు జ్ఞాపికను అందజేశారు. వచ్చిన బంధుమిత్రులకు కరుణాకర్ రెడ్డి అవయవ, శరీర, నేత్ర దానాలపై అవగాహన కల్పించారు. ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన నేత్రదాల కుటుంబ సభ్యులు భార్య వజ్రమ్మ, కూతుర్లు మేఘన, స్పందన, ప్రగతి, ప్రణయ లకు డాక్టర్ దాసరి శంకరయ్య, కాల్వ శ్రీరాంపూర్ మాజీ జడ్‌పిటిసి లంక సదయ్య, డాక్టర్ తిరుపతి ఈ కార్యక్రమంలో పాల్గొని కుటుంబ సభ్యులకు ధన్యవాదములు తెలిపారు. సమాజహితాన్ని కోరి నేత్రదానం చేసిన దాత కుటుంబానికి సదాశయ ఫౌండేషన్ అధ్యక్షులు శ్రావణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, వాసు, త్రివేది ధన్యవాదములు తెలిపారు.

## తాటిపల్లిలో మాయమైన శిలాఫలకాలు లభ్యం

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండలం తాటిపల్లిలో మాయమైన అంబేద్కర్ విగ్రహం దిమ్మకు అమర్చిన శిలాఫలకాలు విగ్రహం సమీపంలో వేదిక వద్దనే ప్రత్యేక్షమైనట్లు స్థానికుల ద్వారా తెలిసింది. అంబేద్కర్ జయంతి రోజు రెండు శిలాఫలకాలు మాయం కావడం గ్రామంలో వివాదాస్పందంగా మారింది. ఈ క్రమంలో స్థానిక సర్పంచ్ జోత్స్న పోలీసులకు కూడా ఫిర్యాదు చేశారు. కాగా దొరికిన శిలాఫలకాలను యాధా స్థానంలోనే శనివారం రోజు అమర్చారు. ఇదిలా ఉండగా సంఘటనపై మల్యాల ఎస్ఐ మంద చిరంజీవి తాటిపల్లి గ్రామానికి వెళ్ళి దర్యాప్తు చేశారు.

## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన డిసిసి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

గొల్లపల్లి,ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం బొంకూర్ గ్రామంలో నిర్వహి స్తున్న క్రికెట్ టోర్న మెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో శనివారం రోజున జగిత్యాల డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. అనంతరం టాస్ వేసి తర్వాత బ్యాటింగ్ చేసి టోర్నమెంట్‌ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ క్రీడలు నిర్వహించడం ద్వారా యువత దేహదారుద్యంతో పాటు స్నేహభావం పెంపుందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బొంకూర్ ఉప సర్పంచ్ శ్రీధర్, గ్రామ శాఖ అధ్యక్షులు కేస సాగర్, ముల్కాల శ్రీనివాస్, సులిగే రఘు, ముల్కల దేవేంధర్, హనుమల్ల కొండయ్య, కొయడ కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

ముత్తారం, ప్రభాతవార్త.

నేడు ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని టిఎస్ ఎన్‌పిడిసిఎల్ అదనపు ఎఇ అజ్మీరా హనుమదాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నాం 12గంటల వరకు ఈ అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. మరమ్మత్తు దృష్ట్యా విద్యుత్‌లో అంతరాయం ఏర్పడుతుందని, సబ్ స్టేషన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సరఫరాలో అంతరాయంకు సహకరించాలని కోరారు.



మెటుపల్లి వార్త


# కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

## అన్ని వసతులతో నిర్మాణాలు మన బస్తీ మన బడితో ప్రభుత్వ పాఠశాలకు మహర్దశ జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో నిర్మిస్తున్నామని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల పట్టణ 47,48వ వార్డు టిఆర్‌నగర్‌లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మన బస్తీ మన బడి కార్యక్రమంలో భాగంగా రూ.55 లక్షల నిధులతో మౌలిక వసతుల కల్పన అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా.సంజయ్ కుమార్.ఎమ్మెల్యే మాట్లాడుతూ

**జగిత్యాలలో అత్యంత వెనుకబడిన ప్రాంతం టిఆర్‌నగర్.....**

మన బస్తీ మన బడి కార్యక్రమంలో భాగంగా జగిత్యాల పట్టణంలో రూ.10 కోట్లతో పాఠశాలల మౌలిక సౌకర్యాల అభివృద్ధికి కృషి,కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు నిర్మిస్తున్నామని ఎమ్మెల్యే సంజయ్ అన్నారు.ప్రతి పాఠశాలలో నేడు ఆంగ్ల మాధ్యమంలో విద్య బోధన,విద్యార్థుల సౌకర్యార్థం పాఠ్య పుస్తకాలలో



తెలుగు,ఆంగ్లం మాధ్యమాల్లో అచ్చు వేయడం జరిగింది.రాష్ట్రంలో విద్య,వైద్యంపై ప్రత్యేక శ్రద్ధ సిఎం కెసిఆర్ పెట్టారని అన్నారు.గురుకుల పాఠశాలల ఏర్పాటు ద్వారా ఒక్కో విద్యార్థిపై లక్షకు పైగా ఖర్చు చేస్తున్నామని అన్నారు. గతంలో టిఆర్‌నగర్‌లో వేసవి వస్తే నీటి టాంకర్‌లు కనిపించేవి.ఇంటింటికి సురక్షిత నీరు మిషన్ భగీరథ పథకంలో భాగంగా ప్రతి ఇంటికి నల్లా ఏర్పాటుతో నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చేసామని అన్నారు.4 ఏండ్లలో ఎన్నో అభివృద్ధి కార్యక్ర మాలు చేపట్టడం జరిగిందని,అన్ని వర్గాల అభివృద్ధికి బిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వ కృషి చేస్తుందని,జీవో 58 ప్రకారం 58 మంది నిరుపేదలకు పట్టాలు అందజేయడం జరిగిందని, మిగిలిన వారికి సైతం పట్టాలు అందజేయడానికి కృషి చేస్తామని దరఖాస్తు చేయాలని అన్నారు. బస్తీ దవాఖాన ఏర్పాటు ద్వారా నిరుపేద ప్రజలకు చాలా ఉపయోగం ప్రతి రోజు 60 మంది రోగులకు ఉపయోగంగా మారింద న్నారు. తెలంగాణ డైయాగ్నోస్టిక్ కేంద్రం ఏర్పాటు ద్వారా 57 రకాల వ్యాధులకు ఉచితంగా పరీక్షలు చేస్తు న్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కౌన్సిలర్‌లు చాంద్‌పాషా, కూతురు రాజేష్,కమిషనర్ డా.నరేష్, డిఈ రాజేశ్వర్,ఎమ్ఈవో గాయత్రి, మాజీ సర్పంచ్ కొండ శ్రీనివాస్,యూత్ అధ్యక్షులు క్రతోజ్ గిరి,యూత్ టౌన్ కార్యదర్శి



సుమన్, నాయకులు సారయ్య, ప్రశాంత్, విఘ్నేష్, శివరాత్రి రాజు కుమార్, రాజు, సతీష్,సంకు శ్రీను,ఎస్ఎంసి చైర్మన్ రవి, ప్రిన్సిపల్, ఉపా ధ్యాయులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 17న మెట్‌పల్లి బార్ ఆసోసియేషన్ కార్యవర్గం ఎన్నికలు

### -ముగిసిన నామినేషన్

*మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :*

మెట్‌పల్లి బార్ ఆసోసియేషన్ ఎన్నికల షెడ్యూల్డ్‌లో భాగంగా నామినేషన్



ధాఖల కార్యక్రమం శనివారంతో ముగిసింది. కాగా ఎన్నికల అధికారులు రాజ్‌మహ్మద్, మగ్గిడి వెంకన్న, వడ్డేపల్లి శ్రీనివాస్‌లు మాట్లాడుతూ నామినేషన్ విత్‌డ్రా చివరి రోజున అధ్యక్ష పదవికి ముగ్గురు పోటీలో ఉండగా, కార్యదర్శి పదవికి ఇద్దరు, సంయుక్త కార్యదర్శి పదవికి ఇద్దరు, జూనియర్ ఈసి నెంబర్‌కు ఐదుగురు పోటీలో ఉన్నట్లు తెలిపారు. మిగిలిన వైస్‌ప్రెసిడెంట్‌గా ఉజ్జల శ్రీనివాస్, ట్రెజరర్‌గా మేడిపల్లి సుమలత, స్పోర్ట్స్ సెక్రటరిగా బిగుల్లా శంకర్, లైబ్రరీ రిప్రజెంటర్‌గా హరిభూషన్, లేడి రిప్రజెంటర్‌గా స్రవంతి, సీనియర్ ఎగ్జిక్యూటివ్‌గా బోద లక్ష్మణ్, తీగల శ్రీధర్, ఎండి రజాక్‌లు ఎన్నికైనట్లు తెలిపారు. ఇట్టి ఎన్నికలు ఈనెల 17న ఉదయం 11గం.ల నుంచి మధ్యాహ్నం 3గం.లకు ఆయా పదవులకు నిర్వహించనున్నట్లు తెలిపారు.

## సర్పంచ్ కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలి

### -టిడిపి నియోజకవర్గ ఇంచార్జి ప్రవీణ్‌కుమార్

*మల్లాపూర్ - ప్రభాతవార్త :*



మండలంలోని గొర్రెపల్లి గ్రామ సర్పంచ్ కొంపల్లి సరోజన కుమారుడు విష్ణు ఇటీవల క్రికెట్ ఆడుతూ గుండెపోటుతో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రవీణ్‌కుమార్ శనివారం పరామర్శించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ మృతుడు విష్ణు గ్రామప్రజలకు, యువతకు సర్పంచ్ అందుబాటులో లేకపోయిన తాను అందుబాటులో ఉంటూ ఎన్నో రకాల సేవ కార్యక్రమాలు చేశాడని హఠాత్తుగా ఆయన మృతి చెందడం బాధాకరమని ప్రభుత్వం విష్ణు భార్యకు అంగన్‌వాడీ టీచర్ ఉద్యోగం కల్పించి సర్పంచ్ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుని అండగా నిలవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కాకర మాధవరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో జరిగే ఆత్మీయ సమ్మేళనానికి జగిత్యాల టి-సెర్ప్ ఉద్యోగాలు

*జగిత్యాల,ప్రభాతవార్త :*

హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో జరిగే టీ-సెర్ప్ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనానికి వెళ్తున్న జగిత్యాల జిల్లా సెర్ప్ ఉద్యోగులకు జెండా ఊపి ప్రారంభించిన జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి కె.లక్ష్మినారాయణ,జిల్లా సెర్ప్ జాక్ నాయకులు యం.దాస్,జిపి చిన్న రాజయ్య, రత్నాకర్,వై.రమాదేవి,వి.గంగాధర్,మరియ,బి.రవీంధర్,శ్రీనివాస్,చక్రవర్తి, రమేష్‌లతో పాటు జిల్లా డిపియంలు,ఎపియంలు,సిసిలు,తరలివెళ్లడం జరిగింది.

## క్రీడాకారులకు జెర్సీలు అందజేత

*మల్లాపూర్ - ప్రభాతవార్త :*



మండలంలోని చిట్టాపూర్ గ్రామంలోని క్రికెట్ క్లబ్ క్రీడాకారులకు పిఏసిఎస్ చైర్మెన్ నేరెళ్ళ మోహన్‌రెడ్డి తన స్వంత నిధులతో జెర్సిలను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దగ్గర కాకుండా క్రీడా, సేవ కార్యక్రమాల్లో పాల్గొని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. జెర్సిలు అందుకున్న క్రికెట్ క్రీడాకారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాయి, పిఏసిఎస్ డైరెక్టర్స్ అంజిరెడ్డి, రంజిత్‌రెడ్డి, మాజీ ఉప సర ్పంచ్ లింగారెడ్డి, వెంకట్‌రెడ్డి, ప్రణయ్, విజయ్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

*మల్లాపూర్ - ప్రభాతవార్త :*



మండంలోని రేగుంట గ్రామంలో శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం శనివారం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా పురోహితులు అలయ కమిటి ఆధ్వర్యంలో స్వామి వారికి వేద మంత్రోచ్చరణాల మధ్య ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు, హోమం, యాగాలను వేదమంత్రోచ్చరణాల మధ్య జరిపించారు. అనంతరం డప్పు చప్పుల మధ్య అంగరంగ వైభవంగా శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం జరిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణ మహోత్సవంను తిలకించారు. భక్తులూ ఆదిక సంఖ్యలో తరలివచ్చి కళ్యాణ మహోత్సవాన్ని తిలకించి ఆశీస్సులు పొందారు. కాగా భక్తులకు ఆన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామస్థులూ పాల్గొన్నారు.

## సబ్‌కలెక్టర్‌ను నియమించాలని మెట్‌పల్లి అభివృద్ధి కమిటి నిరసన

*మెట్‌పల్లి - ప్రభాతవార్త :*



మెట్‌పల్లి సబ్‌కలెక్టర్‌ను వెంటనే నియమించాలని కోరుతూ పట్టణంలోని అంబేద్కర్ పార్క్‌లో మెట్‌పల్లి అభివృద్ధి నియోజకవర్గ సాధన కమిటి నాయకులు శనివారం నిరసన తెలిపారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ గత మూడు సం.ల నుంచి మెట్‌పల్లిలో సబ్‌కలెక్టర్ లేక పరిపాలనలో ప్రజలకు ఇబ్బందులు ఏర్పడుతున్నందున వెంటనే సబ్‌కలెక్టర్‌ని నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి అభివృద్ధి నియోజకవర్గ సాధన కమిటి నాయకులు తోకల సత్యనారాయణ, నాంపల్లి గట్టయ్య, గుంటుక గంఆధర్, మాజీ ఎంపిపి అంజయ్య, దేశరాజు దేవలింగం, మార్గం లింగారెడ్డి, అచ్చ లింగం, పుల్ల జగన్‌గౌడ్, దొంతుల చిన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పావని కంటి ఆసుపత్రిలో ఉచిత కంటి ఆపరేషన్లు

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

జగిత్యాల పావని కంటి ఆసుపత్రి,ఆపి,రోటరీ క్లబ్ జగిత్యాల వారి ఆధ్వర్యంలో జగిత్యాల నియోజకవర్గానికి చెందిన 13 మందికి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.అనంతరం ఉచితంగా మందులు,కంటి అద్దాలు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో డా.విజయ్,కౌన్సిలర్ కూతురు రాజేష్,తొలిప్రేమ శ్రీనివాస్,ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అగ్ని ప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృత ప్రచారం

**- పెద్దపల్లి డివిజన్**

**అగ్నిమాపక అధికారి డి.శ్రీనివాస్**

*పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.*

అగ్ని ప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిల్లా వ్యాప్తంగా విస్తృత ప్రచారం చేస్తున్నామని పెద్దపల్లి డివిజన్ అగ్నిమాపక అధికారి దేవనంది శ్రీనివాస్ తెలిపారు. అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా రెండవ రోజు అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, అగ్ని ప్రమాదాల సమయంలో నియంత్రణకు చేయాల్సిన కార్యచరణపై జిల్లాలోని ముఖ్యమైన ప్రదేశాల వద్ద అవగాహన కార్యక్రమాలను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి డివిజన్ అగ్ని మాపక అధికారి మాట్లాడుతూ అఖిల భారత అగ్ని మాపక వారోత్సవాల సందర్భంగా రెండవ రోజు పెద్దపల్లిలోని బస్టాండ్, రైల్వే స్టేషన్‌లలో అగ్ని ప్రమాదాలు సంభవించుటకు గల కారణాలు, సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అగ్ని ప్రమాదాల నివారణ చర్యలపై అవగాహన కల్పిస్తూ చైతన్య పరచడం జరిగిందని తెలిపారు.



కార్యక్రమంలో అదనపు ప్రధాన అగ్నిమాపకుడు బి.శ్రవణ్ కుమార్, వాహన చోదకుడు జి.శ్రీనివాస్, అగ్నిమాపకుడు పి.నరేందర్ తదితరులున్నారు.

# ప్రైవేటీకరణ పేరుతో సింగరేణి ప్రతిష్టను దెబ్బతీస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

**- సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్**

**అధ్యక్షులు యాదగిరి సత్తయ్య**

*గోదావరిఖని, ప్రభాతవార్త.*



ప్రైవేటీకరణ పేరుతో సింగరేణి ప్రతిష్టను రాష్ట్ర ప్రభుత్వం దెబ్బతీస్తున్నదని బిఎంఎస్ అనుబంధ సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య అన్నారు. శనివారం సింగరేణి ఆర్జీ 1 ఏరియా వర్క్‌షాప్‌లో జరిగిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. సింగరేణిలో విచ్చలవిడిగా జరుగుతున్న ప్రైవేటీకరణ రాష్ట్ర ప్రభుత్వం జోక్యంతోనే జరుగుతుందని అన్నారు. 2014 నాటికి 35 భూగర్భ గనులున్న సింగరేణిలో ఇప్పుడు 24 మాత్రమే ఉన్నాయని అన్నారు. 11 గనుల మూసివేతతో 20వేల మంది కార్మికుల సంఖ్య తగ్గించడం ప్రైవేటీకరణ కాదా అని ప్రశ్నించారు. 3500 కోట్ల నిధులు నిలువ ఉన్న సింగరేణి పరిశ్రమ ఇప్పుడు 12,500 కోట్ల అప్పుల్లో ఉందని, వేతనాల చెల్లింపునకు ప్రతి నెలా బ్యాంకుల చుట్టూ సింగరేణి తిరుగుతూ ఫిక్స్‌డ్ బాండ్లు తాకట్టు పెట్టే పరిస్థితికి వచ్చిందని, దీని ప్రధాన కారణంగా రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్, బొగ్గు బకాయిల రూపేనా ఉన్న 25వేల కోట్లు కాదా అని ప్రశ్నించారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశధారు. రాష్ట్ర ప్రభుత్వం చర్యలను కార్మిక వర్గం ఖండించాలని అన్నారు. సమావేశంలో నాయకులు ఆకుల హరిణ్, వై.సారంగపాణి, పోతురాజు భాస్కర్, ఎల్లావుల కోటయ్య, శ్రీనివాస్, బానోతు రంజిత్ తదితరులున్నారు.

## రోడ్లపై వడ్లు ఆరబోస్తే చట్టపరమైన చర్యలు

**- రూరల్ ఎస్ఐ నాగరాజు**

*వేములవాడ, ప్రభాతవార్త :*

రైతులు రోడ్లపై వడ్లు ఆరబోస్తే చట్టపరమైన చర్యలు తప్పవని వేములవాడ రూరల్ ఎస్ఐ నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పొలంలో కోసిన వడ్లను రోడ్డుపైన ఆరబోయటంతో వడ్ల కుప్పలపై నల్లటి కవర్‌తో మూసి కవర్‌పై రాళ్లు, కట్టెలు, టైర్లు పెట్టడంతో చాలా చోట్ల రోడ్డుపై వెళ్లే ప్రయాణీకులు, వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడి ప్రమాదాలబారినపడి గాయాలపాలు అవుతున్నారని కొన్ని చోట్ల మరణాలు కూడా సంభవిస్తున్నాయన్నారు. ఇందులో భాగంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు వేములవాడ రూరల్ ఎస్ఐ నాగరాజు మాట్లాడుతూ నిబంధనలను అతిక్రమించి ఎవరైనా రైతులు రోడ్లపై వడ్లు ఆరబోస్తే ప్రమాదవశాత్తూ ఏదైనా జరిగితే రోడ్డుపై వడ్లు ఆరబోసినవారే పూర్తి బాధ్యత అవుతారని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు.

## రోడ్లపై ధాన్యం ఆరబోస్తే చట్టరీత్యా చర్యలు

**- రైతులకు పోలీసుల ముందస్తు నోటీసులు జారీ**



*గంభీరావుపేట, ప్రభాతవార్త :*

నిబంధనలకు విరుద్దంగా కోతలకు వచ్చిన వరి ధాన్యాన్ని రోడ్లపై ఆరబోస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని ఎస్ఐ మహేష్ హెచ్చరించారు. శనివారం మండలంలోని పలు గ్రామాల రైతులకు ముందస్తు నోటీసులు జారీ చేశారు. ఏఎస్ఐలు ప్రభాకర్‌రెడ్డి, బాబుల ఆధ్వర్యంలో మండల పరిధిలోని నాగంపేట లక్ష్మీపూర్ తండా పొన్నాలపల్లి గ్రామాల రైతులకు నోటీసులు జారీ చేయడంతో పాటు ఆయా గ్రామపంచాయతీ ఆవరణలో నోటీసులను అతికించారు. రోడ్లపై ధాన్యం ఆరబోసి ధాన్యం కుప్పలపై నల్లటి కవర్లు కప్పి కుప్పల చుట్టూ రాళ్లు కట్టెలు, టైర్లు పెట్టడం మూలంగా దారిన వాహనాల ద్వారా వెళ్లే ప్రయాణీకులు ప్రమాదానికి గురవుతున్నారని ఎస్ఐ తెలిపారు. కొన్నిచోట్ల ప్రమాదం జరిగి వ్యక్తులు చనిపోయినట్లు వివరించారు. ఎవరైనా రైతులు రోడ్లపై ధాన్యం ఆరబోసి ప్రమాదం జరిగిన పక్షంలో వారే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాలకు రైతులకు ఆయా గ్రామపంచాయతీలకు

## అజాగ్రత్తగా వాహనం నడిపిన వ్యక్తిపై కేసు నమోదు

*గంభీరావుపేట, ప్రభాతవార్త :*

అజాగ్రత్తగా వాహనం నడిపి తీవ్ర గాయాలకు కారణమైన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మహేష్ తెలిపారు. గంభీరావుపేట మండలం జగదాంబ తండాకు చెందిన అజ్మీరా దేవేందర్ తన మోటార్ సైకిల్‌పై శనివారం మండల కేంద్రానికి వస్తుండగా ఎదురుగా మోటార్ సైకిల్‌పై వస్తున్న ముదేండ్ల రాములు అతివేగంగా ఢీకొట్టాడు. తీవ్ర గాయాలైన దేవేందర్‌ను ఆసుపత్రికి తరలించారు. బాధితుని ఫిర్యాదు మేరకు రాములుపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## ముగ్గురిపై గృహహింస, వరకట్నం కేసు నమోదు

*గంభీరావుపేట, ప్రభాతవార్త :*

అదనపు కట్నం తేవాలని గృహహింసకు పాల్పడుతున్న ముగ్గురు వ్యక్తులపై శనివారం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మహేష్ తెలిపారు. వివరాల్లోకి వెళితే గంభీరావుపేట మండలం మల్లుపల్లి గ్రామానికి చెందిన జంపల్లి లావణ్యను గూడూరు గ్రామానికి చెందిన జంపల్లి రవితో 2002లో వివాహం జరిపించారు. వివాహ సమయంలో ఆరు తులాల బంగారం 1,50,000 నగదు తోపాటు ఇతర లాంఛనాలతో పెళ్లి జరిపించారు. అనంతరం వారికి ఒక కుమరాత్తె కుమారుడు జన్మించారు. మొదట్లో బాగానే చూసుకున్నప్పటికీ గత 2007 సంవత్సరం నుండి భర్త జంపల్లి రవి, అత్త జంపల్లి మల్లవ్వ మామ జంపల్లి మల్లయ్యలు మానసికంగా శారీరకంగా నిత్యం వేధిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొంది. పెద్దల సమక్షంలో పలుమార్లు పంచాయతీ జరిగినప్పటికీ వారి తీరు మారడం లేదని ప్రస్తుతం ఇంటి నుంచి గెంటివేస్తే తల్లిదండ్రుల వద్ద ఉంటున్నానని బాధితురాలు పోలీస్ స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదు మేరకు ముగ్గురిపై గృహహింస, వరకట్నం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## పాఠశాలలో ఫైర్ సేఫ్టీ ఇన్స్పెక్షన్

*గంభీరావుపేట, ప్రభాతవార్త :*



గంభీరావుపేట మండలంలోని పలు పాఠశాలల్లో శనివారం ఫైర్ సేఫ్టీ ఇన్స్పెక్షన్ నిర్వహించారు. అధికారులు లక్కిరెడ్డి రాజేశ్వరరెడ్డి, చిట్టెంపల్లి రాజు, మహేష్ లతో కూడిన బృందం మండల కేంద్రంలోని ఆక్స్‌ఫర్డ్ ఇంగ్లీష్ మీడియం, శ్రీసాయి, కేజీబీవీ పాఠశాలలను సందర్శించారు. ఫైర్ సేఫ్టీ విధానంలో తీసుకోవాల్సిన పలు జాగ్రత్తలను ఆయా పాఠశాలల ఉపాధ్యాయులకు వివరించారు.




## స్వగ్రామానికి వలసజీవి మృతదేహం

*వీర్నపల్లి, ప్రభాతవార్త :*



వీర్నపల్లి మండలం సీతారాంనాయక్ తండాకు చెందిన బానోతు బావుసింగ్ ఇటీవల మలేసియాలో అనారోగ్యంతో మృతి చెందాడు. మంత్రి కేటీఆర్ చొరవతో శనివారం మృతదేహం హైదరాబాదుకు వచ్చింది. సర్పంచి రవినాయక్ కుటుంబ సభ్యులతో కలిసి మృత దేహాన్ని రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చిన అంబులెన్సులో స్వగ్రామానికి తరలించారు. బంధువులు కుటుంబ సభ్యుల రోధనలు చూపరులను కంటతడి పెట్టించాయి. శనివారం స్థానికంగా బావుసింగ్ పార్థీవదేహానికి అంత్యక్రియలు నిర్వహించారు. మంత్రి కేటీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## సమ్మె నోటీసులు ఎంపీడీవోకు అందజేత

*వీర్నపల్లి, ప్రభాతవార్త :*



వీర్నపల్లి మండల కేంద్రంలో శనివారం పంచాయతీ కార్యదర్శుల సమైఖ్య కమిటీని ఎన్నుకున్నారు. నఅధ్య క్షుడిగా బానోతు రాజు నాయక్, ఉపాధ్యక్షుడిగా గొల్లపల్లి కృష్ణ, కోశాధికారిగా ఉస్మాన్‌లు ఏకగ్రీవమయ్యారు. ప్రధానకార్యదర్శిగా బొల్లారపు కృష్ణ, సలహాదారులుగా పురుషోత్తం, గౌరవ సలహాదారులుగా తిరుపతిలు వ్యవహరించనున్నారు. తర్వాత ఎంపీడీవో నరేష్‌కు సమ్మె నోటీసులు అందజేశారు. నాలుగేళ్ల గడుస్తున్నా పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చెయ్యలేదని ఆరోపించారు. పని ఒత్తిడిని తగ్గించి న్యాయపరమైన సమస్యలు పరిష్కరించాలని కోరారు.

## నేడు మూడపల్లిలో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్

*చందుర్తి, ప్రభాతవార్త :*

చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో యునైటెడ్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్నట్లు గ్రామ సర్పంచి చిలుక అంజిబాబు తెలిపారు. గ్రామానికి చెందిన జేపీ రావు నేతృత్వంలో ఈటోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన ప్రథమ జట్టుకు రూ.40 వేలు, ద్వితీయ బహుమతి జట్టుకు రూ.20 వేలు నగదు బహుమతి అందించడం జరుగుతుందన్నారు. ఆసక్తిగల క్రీడాకారులు మూడపల్లి గ్రామంలో తమపేర్లను నమోదు చేసుకోవాలన్నారు.

## రాజన్న హుండీ ఆదాయం రూ. 1 కోటి 46 లక్షలు

*వేములవాడ, ప్రభాతవార్త :*



వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారికి భక్తులు సమర్పించిన వివిధ కానుకల ద్వారా కోటి 46 లక్షల ఆదాయం సమకూరినట్లు ఆలయ అధికారులు తెలిపారు. గత 18 రోజులుగా భక్తులు స్వామివారికి సమర్పించిన వివిధ కానుకల హుండీలను ఆలయ ఓపెన్ స్లాబ్ ప్రాంగణంలో లెక్కింపు జరిపారు. ఈ లెక్కింపులో నగదు రూపేణా 1 కోటి 46 లక్షలు 94 వేల 33 రూపాయలు, బంగారం 550 గ్రాములు, వెండి 13 కిలోల 100 గ్రాములు ఆదాయంగా సమకూరినట్లు తెలిపారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌళిక వసతుల్లో నిర్లక్ష్యం చేయవద్దు

## - వేసవి కాలంలో పెషెంట్లకు ప్రత్యేక సదపాయాలు కల్పించాలి
## - ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు



**మంథని - ప్రభాతవార్త:** మంథని పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రితోపాటు మాతశిశుఆరోగ్యం కేంద్రంలోని పెషెంట్లకు ఇక్కడి వచ్చే వారికి వైద్య అధికారులు మౌళిక వసతులు కల్పించేవిధంగా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని మంథని ఎమ్మెల్యే ఆసుపత్రి అభివృద్ధి కమిటి చైర్మన్ శ్రీధర్‌బాబు సూచించారు. శనివారం ప్రభుత్వ ఆసుపత్రులకు సంబంధించిన సమస్యలపైన ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డితో పాటు వైద్యసిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రితో పాటు మాతాశిశు కేంద్రంలోని పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని వైద్యకోసం వచ్చిన వారికి మెరుగైన వైద్యసేవలు అందించాలని నిత్యం పెషెంట్లకు డాక్టర్లు అందుబాటులో ఉండాలన్నారు. అత్యవసర అంబులెను ్స ను అందుబాటులో ఉంచుకోవాలని ఆయన సూచించారు. మంథని ప్రాంతంలో నిత్యం కొతుల దాడుల్లో ప్రజలు గాయపడుతున్నారని దీనికోసం ఆసుపత్రిలో పాయిజన్, స్నేక్‌బైట్ ట్రీట్‌మెంట్, ఇంజక్షన్లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. వేసవి కాలంలో వడదెబ్బలకు గురైయే ్య వారి పెషెంట్లకు మెరుగైన చికిత్స అందిస్తూ వారి కోసం ఆసుపత్రిలో చల్లని వాతావర్ణం ఏర్పాటు చేసేవిధంగా చూడాలన్నారు. వీటికోసం ఎయిర్‌కూలర్లు, రిఫ్రిజిరేటర్లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఇదిలా ఉండగా మంథని ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి 2 సంవత్సరాల నుండి నిధులు కేటాయించకపోవటంతో ఆసుపత్రి అభివృది ్ధకి పేషెంట్ల వసతులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని ప్రభుత్వం వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ ఆసుపత్రులకు నిధులు కేటాయించాలని ఆయన జిల్లా కలెక్టర్‌కు లేఖద్వార కోరారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక నిదుల ద్వార మంథని ప్రభుత్వ ఆసుపత్రికి, మాతాశిశుఆసుపత్రికి నిధులు మంజూరు చేయాలన్నారు. అదేవిదంగా మంథని ప్రభుత్వ ఆసుపత్రితో పాటు మాతాశిశు ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న శానిటేషన్ సిబ్బందికి గత 8నెలలుగా వేతనాలు అందలేదని వారికి వెంటనే వేతనాలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కలెక్టర్‌ను కోరారు. ఈ సమావేశంలో వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

# మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను సత్కరించిన జడ్పిటిసి



**గోదావరిఖని, ప్రభాతవార్త:** హైదరాబాద్ నడిబొడ్డును భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ 125 అడుగుల మహా విగ్రహ ఏర్పాటులో కీలక బాధ్యతలు స్వీకరించి, అందుకు తగ్గట్లు కృషి చేసి సిఎం కెసిఆర్ ప్రశంసలు అందుకున్న మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు అభినందనలు తెలియజేస్తూ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను బిఆర్ఎస్ నాయకులు, పాలకుర్తి జడ్పిటిసి కందుల సంధ్యారాణి పోచం దంపతులు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ముందుగా మొక్క అందజేసి, శాలువా కప్పి సత్కరించి అభినందనలు తెలిపారు. భవిష్యత్‌లో మంత్రి కొప్పుల ఈశ్వర్ మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని జడ్పిటిసి కందుల సంధ్యారాణి ఆకాంక్షించారు.

# జాగ్రత్తలు తీసుకుంటే అగ్ని ప్రమాదాలు నివారించవచ్చు

## - జిల్లా ఫైర్ అధికారి కొమురయ్య
## - అగ్ని ప్రమాదాల నివారణపై ఫైర్ సిబ్బంది ప్రదర్శనలు





**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త:** తగు జాగ్రత్తలు తీసుకుంటే అగ్ని ప్రమాదాలను నివారించవచ్చని జగిత్యాల జిల్లా ఫైర్ అధికారి సిఎస్ కొమురయ్య అన్నారు. అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్, పాత బస్టాండ్లో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ఏ విధమైన చర్యలు చేపట్టాలో సిబ్బందితో కలిసి ఆయన పలు అగ్నిమాపక ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిలిండర్ మంటలు అంటుకున్న తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఇల్లు, వంటగదిలు పాఠశాలలో, ఆసుపత్రులు, షాపింగ్ మాల్స్‌తో పాటు గోదాములు, గిడ్డంగులు, తాత్కాలిక నిర్మాణంలో, పందిళ్లు, కర్మగారాల్లో అగ్ని ప్రమాదాలు సంబంధించే సమయంలో ఏ విధమైన జాగ్రత్తలు, చర్యలు చేపట్టాలని అంశాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎల్‌ఎఫ్‌కె రవీంధర్, ఆపరేటర్లు ఎం.మల్లేష్ం, టి.దత్తురాంసింగ్, ఎఫ్‌ఎంబి.శ్రీనివాస్, కె.ప్రశాంత్, కె.నరేష్, కె.మహర్షి, ఎం.వేణు, గంగేష్, సిబ్బంది పాల్గొన్నారు.

**అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే...:** అగ్ని మాపక శాఖలో 1944, ఏప్రిల్ 14న జరిగిన అగ్నిప్రమాదంలో 66 మంది ఫైర్‌మెన్‌లు మరణించారు. వారి జ్ఞాపకార్థం నేషనల్ ఫైర్ సర్వీస్ డే సంధర్భంగా ఏప్రిల్ 14 నుంచి 20 వరకు జరిగే అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్‌ను జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, అగ్నిమాపక అధికారి కొమురయ్య, కౌన్సిలర్లు ముస్కు నారాయణరెడ్డి, చుక్క నవీన్, కమిషనర్ డా.నరేష్, డిఈ రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ఛలో వరంగల్ ఓరుగల్లు పోరుబాటలో పాల్గొన్న గొట్టిముక్కుల



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ చేపట్టిన ఛలో వరంగల్ ఓబిజెపి ఓరుగల్లు పోరుబాట, నిరుద్యోగుల మార్చ్, టిఎస్‌పిఎస్‌సి ప్రశ ్న పత్రాల లీకేజీపై జరిగిన పెద్దపల్లి నియోజక వర్గ బిజెపి నాయకులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో కట్కూరి సత్యనారాయణ రెడ్డి, ప్రమోద్ రావు, కోల సుధాకర్, వునుకొండ తిరుపతి, సయ్యద్ ఫయాజ్, మోర మనోహర్, నాయిని శ్రీనివాస్ రెడ్డి, లింగంపల్లి కరుణాకర్, ఐద తిరుపతి, యాతం అనిల్, పల్లెర్ల అజయ్ తదితరులున్నారు.

# ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటులో ప్రభుత్వం వివక్ష

## పరిశ్రమను సిరిసిల్లలో ఏర్పాటు చేయాలి
## విద్యాసంస్థలు మీకు..విష వాయువుల పరిశ్రమ మాకా...?
## ఇథనాల్ పరిశ్రమ స్థానంలో గతంలో నిర్మిస్తామన్న ఆసుపత్రిని, గురుకుల కళాశాల నిర్మించాలి
## రాజకీయాలకు అతీతంగా ప్రజలు ఉద్యమిస్తుంటే
## కాంగ్రెస్ రాజకీయం చేస్తోందనడం హాస్యాస్పదం
## చక్కెర కర్మగారాన్ని కేటిఆర్ తెరిపిస్తామనడం హాస్యాస్పదం
## పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:** ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటులో ప్రభుత్వం వివక్ష చూపడం సరికాదని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో ఇందిరాభవన్‌లో శనివారం పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఇథనాల్ పరిశ్రమ తన ప్రాంతంలో ఏర్పాటు చేయవద్దని 20 రోజులుగా రాజకీయాలకు అతీతంగా వెల్గటూర్ మండలంలోని పాశిగాం, వెంకటాపూర్ స్తంభంపల్లి, వెల్గటూర్ గ్రామాల ప్రజలు ఉద్యమిస్తున్న, వాస్తవాలను పరిగణలోకి తీసుకోకుండా ఏకపక్షంగా పరిశ్రమ ఏర్పాటుకు పనులు ప్రారంభించేందుకు మంత్రి కొప్పుల ఈశ్వర్ భూమి పూజ చేయడం సరికాదన్నారు. తొమ్మిది కోట్ల లీటర్ల విత్తనాలు ఉత్పత్తికి ఒక టిఎంసి నీరు అవసరం అవుతుందని, సాగునీరుతో పాటు హైదరాబాద్ ప్రాంతానికి తాగునీరు అందించే ఎల్లంపల్లి ప్రాజెక్టు నుండి తీసుకున్న నీరు వినియోగించిన అనంతరం మళ్లీ అదే జలాశయంలోకి మల్లిస్తారన్నారు. వాస్తవ పరిస్థితిని పరిగణలోకి తీసుకోకుండా కాంగ్రెస్ రాజకీయంగా అడ్డుకోవాలని చూస్తుందని తప్పుడు ప్రచారం చేస్తున్నదని అన్నారు. కాలుష్య ప్రభావిత పరిశ్రమ ఏర్పాటు చేసేటప్పుడు ప్రభావిత గ్రామాల ప్రజల అభిప్రాయాలను సేకరించడం తప్పనిసరినే నిబంధన కూడా మరిచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిరిసిల్లలో విద్యాసంస్థలు ఏర్పాటు చేస్తూ కాలుష్యాన్ని విత్తనాలు పరిశ్రమలు మాత్రం మరోచోటికి ఎందుకు తరలించారు. రైతుల పక్షాన నిలబడి మాట్లాడాల్సిన రవీంద్రరావు పదవినీ కాపాడుకునేందుకు ప్రభుత్వాన్ని ప్రశ్నించకుండా రైతుల నోట్లో మట్టి కొట్టిన కొండూరి రవీంధర్‌రావుకు మాట్లాడే హక్కు లేదు. తొమ్మిదేళ్లుగా రైతులకు పంట రుణాలపై నాలుగు శాతం వడ్డీ రాయితీ దీర్ఘకాలిక మధ్య కాలిక రుణాలపై 6 శాతం రాయితీ ఇప్పించక పోయిన రవీంధర్‌రావు, టేస్కాట్ చైర్మన్‌గా కొనసాగే నైతిక హక్కు లేదు.

**మంత్రి కెటిఆర్ సన్నాయి నొక్కులు...:** ఉమ్మడి రాష్ట్రంలో దక్కన్ షుగర్ ఫ్యాక్టరీలో 51 శాతం వాటా విక్రయించగా తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో రాష్ట్ర ఏర్పాటు అనంతరం పరిశ్రమను ప్రభుత్వమే నిర్వహించేలా చర్యలు చేపడుతామని చెప్పడంతో పాటు, మేనిఫెస్టోలో సైతం పెట్టారని అన్నారు. వైద్య నాథన్ కమిటీ సిఫార్సుల మేరకు కాంగ్రెస్ సహకార సంస్థలకు 4000 కోట్లు గ్రాంట్ ఇచ్చామని గుర్తు చేశారు. ఎఫ్‌సిఐ ప్రతి క్వింటాళ్లకు హమాలీ చార్జీలు రూ.5.50 ఇస్తోందని, రైతులకు ఈ హమాలీ చార్జీలు ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వమే జేబులో వేసుకుంటుంది. ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటు చేస్తే వలసలు తప్పవని, నిర్వాసితులకు ఉద్యోగాలు ఇప్పించాలని మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు హితవు పలికారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, పిసిసి సభ్యులు గిరి నాగభూషణం, పిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ బండ శంకర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కల్లెపల్లి దుర్గయ్య, గాజుల రాజేంధర్, ఎండి మున్నా, రాధా కిషన్, పిసిసి ఎన్ఆర్ఐ సెల్ కన్వీనర్ చాంద్‌పాషా, మహిపాల్, గంగారెడ్డి, సర్పంచులు శైలేంధర్‌రెడ్డి, మురళి వెల్గటూర్ మండల గ్రామస్తులు పాల్గొన్నారు.



# 6 రోజులు హాత్ సే హాత్ జోడో పీపుల్స్ మార్చ్

## - కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** ఆదివారం రోజు నుంచి 6 రోజుల పాటు పెద్దపల్లి జిల్లాలో సిఎల్‌పి నేత బట్టి విక్రమార్క హాత్ సే హాత్ జోడో పీపుల్స్ మార్చ్ జరుగుతుందని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ తెలిపారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని సిరి పంక్షన్ హాల్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతీ కాంగ్రెస్ నాయకుడు, కార్యకర్త ఈ పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ఉపాధ్యక్షుడు చింతకుంట విజయరమణా రావు, జగిత్యాల కాంగ్రెస్ అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ తదితరులున్నారు.



# త్వరలో జర్నలిస్టుల నివేశన స్థలాల కలను సాకారం చేస్తాం

**- పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** నియోజక వర్గంలోని జర్నలిస్టులకు త్వరలో నివేశన స్థలాలు కేటాయించేలా చర్యలు తీసుకుంటామని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి హామీ ఇచ్చారు. టియుడబ్ల్యూజె (ఐజెయు) జిల్లా అధ్యక్షులు బుర్ర సంపత్ గౌడ్ ఆధ్వర్యంలో పెద్దపల్లి నియోజక వర్గ పరిధిలోని జర్నలిస్టులకు నివేశన స్థలాలు కేటాయించాలని కోరుతూ శనివారం ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డిని క్యాంప్ కార్యాలయంలో కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జర్నలిస్టుల న్యాయమైన కోర్కెలను తీర్చే బాధ్యత ప్రజాప్రతినిధిగా తనపై ఉందని స్పష్టం చేశారు. జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం పని చేస్తోందని పేర్కొన్నారు. జర్నలిస్టులకు కేటాయించేందుకు అనువైన ప్రభుత్వ భూములు లేకపోవడం వల్ల పంపిణీలో జాప్యం జరుగుతుందని, అతి త్వరలోనే ఈ సమస్యను అధిగమించి స్థలాలు కేటాయించేలా అధికారులకు తగిన మార్గనిర్దేశనం చేస్తామని తెలిపారు. అర్హులైన జర్నలిస్టుల జాబితాను రూపొందించి తనకు అందించాలని జర్నలిస్టు నాయకులకు ఆయన సూచించారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు బుర్ర సంపత్ మాట్లాడుతూ చాలా ఏళ్లుగా నివేశన స్థలాల కోసం జర్నలిస్టులు పోరాటం చేస్తున్నారని, ఇప్పటికే పలు సార్లు ప్రభుత్వానికి వినతి పత్రాలు అందించామని, ప్రభుత్వం వెంటనే స్పందించిన తగిన న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సెల్ మెంబర్ టికె.శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు నారాయణదాసు



అశోక్, జిల్లా సంయుక్త కార్యదర్శి కొమురవెల్లి భాస్కర్, సీనియర్ జర్నలిస్టు అడ్డగుంట రాజేందర్, జిల్లా కార్యవర్గ సభ్యులు పులిపాక రామక్రిష్ణ, ఆరెల్లి మల్లేష్, లింగమూర్తి యాదవ్, వీరమల్ల విద్యా సాగర్ రావు, బెజ్జంకి నరేష్, ఆకుల రమేష్, ముఖేష్, కొమిరిశెట్టి శ్రీనివాస్, క్రిష్ణమూర్తి, శివాచారి, గుడ్ల శ్రీనివాస్, రమేష్, ప్రవీణ్ రెడ్డి, శ్రీనివాస్, బాలసాని వెంకటేష్, అమర్, మేకల మల్లేష్, అనంత రెడ్డి, చేగొండ రవి కుమార్, కొలిపాక క్రిష్ణ, పూరెల్ల శ్రావణ్, కుమార్, బిర్రు రంజిత్, ఇబ్రహీం, సాగర్, వివిధ మండలాలకు చెందిన జర్నలిస్టులు ఎస్.చంద్రమౌళి, ఆర్.కోటేశ్వర్, వి.రమేష్, ఆర్.మృత్యుంజయ, కె.చంద్రమౌళి తదితరులున్నారు.

# నేషనల్ గణితం ఒలింపియాడ్ విజేతలకు బహుమతుల ప్రధానం

**కరీంనగర్ ఎడ్యూకేషనల్ ప్రభాతవార్త:** స్థానిక భగవతి పాఠశాలలో పాఠశాల స్థాయిలో నిర్వహించిన నేషనల్ గణితం ఒలంపియాడ్ పరీక్షలు మూడవ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యార్థులు పాల్గొని విజేతలుగా నిలిచారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు సర్టిఫికేట్, గోల్డ్ మెడల్‌ను పాఠశాల చైర్మన్ బి.రమణారావు, కరెస్పాండెంట్ బి.విజయలక్ష్మి బహుకరించి, వారిని అభినందించారు. ఇలాంటి విజయలెన్నో ముందు ముందు సాధించాలని ఆకాంక్షించారు.



# అన్ని కార్మిక సంఘాలతో సంప్రదింపులు జరపాలి

**- ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య**




**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించడం ఇష్టం లేకపోతే రద్దు చేసి అన్ని కార్మిక సంఘాలతో కార్మికుల సమస్యలపై సంప్రదింపులు జరపాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. శనివారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్‌లో జరిగిన ఎఐటియుసి కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణిలో గుర్తింపు ఎన్నికలు నిర్వహించాలని యాజమాన్యంకు, రాష్ట్ర ప్రభుత్వానికి, టిబిజికెఎస్‌కు ఇష్టం లేదని అన్నారు. ఇష్టం లేకపోతే టిబిజికెఎస్ గుర్తింపును రద్దు చేసి అన్ని కార్మిక సంఘాలతో సంప్రదింపులు జరపాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం వల్లే వేజ్‌బోర్డు ఆలస్యం జరుగుతుందని, వెంటనే వేజ్‌బోర్డు సమావేశాన్ని ఈసారి పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై ఎఐటియుసి ఆందోళనలు చేపడుతుందని అన్నారు. సమావేశంలో నాయకులు ఎల్.ప్రకాష్, కె.రాజ్‌కుమార్, వైవి.రావు, ఆరెల్లి పోశం, మడ్డి ఎల్లాగౌడ్, రంగు శ్రీనివాస్, బి.అన్నా రావు తదితరులున్నారు. ఈ సందర్భంగా ఎఐటియుసిలో నూతన నియామకాలు చేపట్టినట్లు ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య తెలిపారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆర్జీ రీజియన్ క్లరికల్ ఇన్‌ఛార్జిగా కె.శ్రీనివాస రావును, సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఆర్జీ రీజియన్ ఇన్‌చార్జిగా బుర్ర తిరుపతిని, ఆర్జీ 1 ఏరియాలోని సివిల్ డిపార్ట్‌మెంట్ ఇన్‌ఛార్జిగా తాని రాజబాబును నియమించడం జరిగిందని ఆయన తెలిపారు.

# వేసవి కాలంలో జాగ్రత్తలు పాటించి అగ్ని ప్రమాదాలను నివారించాలి

**- అగ్ని ప్రమాదాలపై ప్రజలకు అవగాహన**

**జమ్మికుంట, ప్రభాత వార్త:** వేసవికాలంలో జాగ్రత్తలు పాటించి అగ్ని ప్రమాదాలను నివారించాలని అగ్ని మాపక అధికారులు అన్నారు. చిన్న చిన్న పొరపాట్లే భారీ నష్టానికి దారి తీస్తాయని కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం వల్ల అగ్ని ప్రమాదాల నుండి తప్పించుకోవచ్చని అగ్నిమాపక అధికారులు ప్రజలకు తెలిపారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా శనివారం జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అగ్నిమాపక సిబ్బంది అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... మనం ఇండ్లలో చేసే చిన్న చిన్న పొరపాట్ల వల్ల భారీ ఆస్తి నష్టాన్ని చూడాల్సి వస్తుందని కాబట్టి కొన్ని జాగ్రత్తలు పాటిస్తే అగ్ని ప్రమాదాల నుండి మన ఆస్తులను ప్రాణాలను కాపాడుకోవచ్చని వారు అన్నారు. ముఖ్యంగా ఇంట్లో వంట అయిపోగానే ఖచ్చితంగా రెగ్యులేటర్ ఆఫ్ చేయాలని చెప్పారు. అంతేకాకుండా చిన్న పిల్లలకు అందుబాటులో లైటర్ లేదా అగ్గిపెట్టే ఉండకుండా చూడాలని వారు ఈ సందర్భంగా తెలిపారు. కొంత మంది సిగరేట్లు, బీడీలు కాల్చి వాటిని అర్పకుండానే చుట్టుపక్కల పడేస్తారు కాబట్టి వాటిని ఆర్పి బయట వేయాలని అన్నారు. ముఖ్యంగా ఇండియాలో ఐఎస్ఐ కంపెనీకి చెందిన వైర్లను ఉపయోగించాలని దీని ద్వారా కరెంట్ షార్ట్ సర్క్యూట్ అయ్యే అవకాశం తక్కువగా ఉంటాయని అన్నారు. ఇంటికి



తాళం వేసి చాలా రోజులు ఊరు వెళ్ళాలనుకుంటే మాత్రం తప్పకుండా ఇంట్లో మెయిన్ బంద్ చేసి వెళ్ళాలని వారు అన్నారు. మరి కొంత మంది రైతులు తమ పంట పొలాల్లో పంటను తీసిన తర్వాత మిగిలిన పంట వ్యర్ధాలను నిప్పు పెట్టి కాల్చడం జరుగుతుందని దాని ద్వారా మీ పొలంతో పాటు పక్కన ఉన్న గడ్డివాములు ఇతర గుడిసెలు దగ్ధం అయ్యే అవకాశం ఎక్కవగా ఉంటాయని దీని ద్వారా అగ్ని ప్రమాదాలు భారాగా జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని కాబట్టి రైతులు వాటి పట్ల జాగ్రత్త వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది శ్రీనివాస్, రవీందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కొప్పులను కలిసిన బాపురెడ్డి



**కథలాపూర్, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ చైర్మెన్ లోక బాపురెడ్డి శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. దేశంలో అతిగొప్పగా డాక్టర్ బిఆర్.అంబేడ్కర్ విగ్రహం నిర్మించి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌తో 125అడుగుల అంబేడ్కర్ విగ్రహాన్ని ప్రారంభోత్సవం చేయించిన విగ్రహ నిర్మాణం కోసం అహర్నిశలు కృషి చేసిన మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మెన్ లోక బాపురెడ్డి, రాష్ట్ర డెయిరీ అభివృద్ధి కార్పోరేషన్ మాజీ చైర్మెన్ లోక భూమారెడ్డిలు కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

# ఉస్మానియా విద్యార్థి నారాయణకు డాక్టరేట్



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లి మండలం అప్పన్నపేటకు చెందిన భూపల్లి నారాయణ ప్రతిష్టాత్మకమైన ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ అందుకున్నారు. ఇంగ్లీష్ డిపార్ట్‌మెంట్ ప్రొఫెసర్ బి.గోపాల్ రావు పర్యవేక్షణలో ఆమెరికల్ లిటరేచర్లో ఫ్రం నిహిలిజం టు అఫర్మేషన్: ఎ స్టడీ ఆఫ్ సెలెక్టెడ్ వర్క్స్ ఆఫ్ ఎర్నెస్ట్ హెమింగ్వే అండ్ స్కాట్ ఫిట్జెరాల్డ్ అనే అంశంపై పరిశోధన చేసినందుకు గాను డాక్టరేట్ ప్రదానం చేశారు. అప్పన్నపేటకు చెందిన భూపల్లి నారాయణ భూపల్లి ముత్యాలు, శంకరమ్మల కుమారుడు, పెద్దపల్లిలో గల చారిత్రాత్మకమైన ఇండియన్ మిషన్ సెకండరీ పాఠశాలలో 10వ తరగతి వరకు చదివాడు. ఎపిఆర్‌జెసి నాగార్జున సాగర్ ఇంటర్మీడియట్, కరీంనగర్‌లోని ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బిఎ, కాకతీయ విశ్వవిద్యాలయంలో పిజి ఇంగ్లీష్, బిఎడ్ పూర్తి చేశారు. హైదరాబాద్‌లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విదాల్యంయలో ఎంఫిల్ పట్టా పొందాడు. ఉద్యమాలకు గడ్డ అయిన ఉస్మానియా యూనివర్శిటీలో పిహెచ్‌డిలో చేరి నేడు డాక్టరేట్ అందుకున్నారు. ఈ డాక్టరేట్ పొందేందుకు ప్రధానమైన ప్రేరణ భారత రత్న డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జీవితం నుంచే పొందానని ఈ సందర భంగా నారాయణ పేర్కొన్నాడు. డాక్టరేట్ పొందే వరకు నిరంతరం ప్రోత్సహించిన అధ్యాపకులకు, మిత్రులకు, కుటుంబ సభ్యులకు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఏరియా ఆసుపత్రిలో 8 కంటి శస్త్ర చికిత్సలు విజయవంతం

**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ ఏరియా ఆసుపత్రిలో ఎనిమిది కంటి శస్త్ర చికిత్సలు విజయవంతంగా నిర్వహించినట్లు ఆసుపత్రి సూపరిండెంట్ రేగులపాటి మహేష్‌రావు తెలిపారు. కంటిలో మోతో బిందు పొరతో బాధపడుతూ చూపు మందగించి కంటి వైద్యం కోసం ఏరియా ఆసుపత్రికి వచ్చిన వారికి వైద్యుల సూచనల మేరకు మోతెబిందు శస్త్ర చికిత్స అందించారు. ఇందులో భాగంగా గోపాల్‌రావుపల్లి గ్రామానికి చెందిన దుర్గయ్య, తాటిపల్లికి చెందిన లక్ష్మి, బావుసాయిపేటకు చెందిన ప్రమీల, వరదవెల్లికి చెందిన హనుమయ్య, మానాలకు చెందిన ఏరా, రుద్రంగికి చెందిన శంకర్, వేములవాడకు చెందిన లక్ష్మి, దేవమ్మలకు శుక్లం తొలగించి లెన్స్‌ను అమర్చి శస్త్ర చికిత్సలు విజయవంతంగా పూర్తిచేసినట్లు తెలిపారు. ఆరోగ్యశ్రీ ద్వారా ఇట్టి కంటి ఆపరేషన్లు పూర్తి ఉచితంగా చేయడం జరుగుతుందని, ఇట్టి చికిత్సలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనిల్‌క ఉమార్, కంటి వైద్య చికిత్స నిపుణులు రత్నమాల, కంటి వైద్య సహాయకులు నర్సింగం, రాజేందర్, ఓటి సిబ్బంది, ఆరోగ్యమిత్ర పద్మారావు ఉన్నారు.



# మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందులు

కోరుట్ల, ప్రభాతవార్త

రంజాన్ మాసంలో నిర్వహించే ఇఫ్తార్ విందులు మత సామర స్యానికి ప్రతీకగా నిలుస్తాయని కోరుట్ల ఆర్డీఓ వినోద్‌కుమార్ అన్నారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్, పెన్షనర్స్ అసోసియేషన్ కోరుట్ల డివిజన్ శాఖ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగ అనేది మానవాళికి హితాన్ని బోధిస్తుందని, ముస్లింలు అత్యంత పవిత్రంగా జరుపుకునే రంజాన్ పండుగ సైతం ఇదే హితాన్ని మానవాళికి అంది స్తుందన్నారు. మన జాతీయతకు, సంస్కృతికి దోహదం చేసు _న్న అన్ని పండుగలు జాతీయ సమైక్యతకు ప్రతిబింబమన్నారు. సీనియర్ సిటిజన్స్, పెన్షనర్స్ అసోసియేషన్ కలిసి మెలిసి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసి మత సామరస్యంగా మెలిగినట్లే, అన్ని మతాల పండుగల్లో జాతీయ సమైక్యత చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్, పట్టణాధ్యక్షుడు పబ్బ శివానందం, కార్యదర్శి విశ్వనాథం, నాయకులు హన్మంత్ రెడ్డి, యాకూబ్, రాజ్‌మోహన్, సైఫొద్దీన్, రాజయ్య, జావిద్, సాబితలి, జాఫర్, ఇస్మాయిల్, రాజేశం, సీనియర్ సిటిజన్స్, పెన్షనర్స్ ప్రజాప్రతినిధులు తదితరులు




## బకాయిలను విడుదల చేయాలి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి శేర్ నర్సారెడ్డి అన్నారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం స్కాలర్‌షిప్, ఫీజురియంబర్స్‌మెంట్ రూ. 32వందల కోట్ల బకాయిలను చెల్లించకుండా నిర్లక్ష్యం వహిస్తునందన్నారు. కోర్సు పూర్తైన విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోవడానికి వెళ్లడం కోసం తమ సర్టిఫికెట్లను ఇవ్వాలని కళాశాల యాజమాన్యాలను అడిగితే ఫీజు రియంబర్స్ రాలేదని, ఫీజులు చెల్లిస్తేనే సర్టిఫికేట్లు ఇస్తామని చెబుతున్నారన్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడకుండా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## ఖమ్మంపల్లిలో బలగం సినిమా ప్రదర్శన



ముత్తారం, ప్రభాతవార్త.

కుటుంబ సంబంధాలను బలంగా చూపించిన బలగం సినిమాను ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామంలో ప్రదర్శించారు. గ్రామ సర్పంచ్ సముద్రాల రమేష్ ఆధ్వర్యంలో బలగం సినిమాను ప్రొజెక్టర్ ద్వారా ప్రదర్శించారు. గ్రామ ప్రజలు ఈ సినిమాను ఆసక్తిగా తిలకించారు. సినిమాలో కొమురయ్య మరణించిన తరువాత పిట్ట ముట్టే సన్నివేశం ప్రజలను కంట తడి పెట్టించింది. అన్నదమ్ములా, ఆడబిడ్డల అనుబంధం సినిమాలో చాలా బాగా చిత్రీకరించారు. సినిమా చూస్తుండగావ చిత్రంలోని చివరి పాట తోడుగా మాతో ఉండి నీడగా మాతో నడిసి, నువ్వెక్కడెల్లి నావు కొమురయ్య అనే పాటకు కొంత మంది ఉద్వేగం చెంది కన్నీరు పెట్టుకున్నారు. ఈ సినిమా ద్వారా పూర్వపు రోజులను గుర్తు చేశారని, మానవ సంబంధాలను తెలిపారని అన్నారు. ప్రపంచంలో అన్నింటి కంటే మానవ సంబంధాలే గొప్పవని, గ్రామ ప్రజలకు సినిమా చూపించినందుకు సర్పంచ్ సముద్రాల రమేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన శ్రీధర్‌బాబు



ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చాంద్ పాషా రెండవ కోడలు అతీయా కౌసర్ శనివారం మృతి చెందగా, ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు శనివారం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ముందుగా పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. అదేవిధంగా అదే గ్రామానికి చెందిన బిరుదు ప్రభాకర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, మండల పార్టీ అధ్యక్షులు దొడ్ల బాలాజీ, అడవి శ్రీరాంపూర్ ఎంపిటిసి దొడ్డ గీతారాణి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మద్దెల రాజయ్య, కాంగ్రెస్ నాయకులు తూటి రఫి, లక్కం ప్రభాకర్, కోల విజయ్ కుమార్ గౌడ్, గాదం శ్రీనివాస్ తదితరులున్నారు.

## దళిత రత్న అవార్డు ఎంపికైన మొలుగు రాజు

సైదాపూర్, ప్రభాతవార్త ః



సైదాపూర్ మండలం ఎలాబోతారం గ్రామానికి చెందిన యునైటెడ్ దళిత్ ఫ్రంట్ మీడియా, సోషల్ అక్టివిటిస్ట్ మొలుగు రాజుకు దళిత రత్న అవార్డు అందుకున్నారు. అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో భాగంగా హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో జరిగిన సమావేశంలో ఈ అవార్డును అందజేశారు. దళితుల అభ్యున్నతికి, జాతి ఆత్మగౌరవానికి, రాజ్యాంగ పరిరక్షణకు, సమానత్వానికి ప్రతీకగా అందించే అత్యున్నత ప్రతిష్టాత్మకమైన దళిత రత్న అవార్డులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహనీయులు బాబు జగ్జీవన్‌రామ్, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఉత్సవ కమిటీలను ఏర్పాటు చేసి అవార్డు గ్రహీతలను ప్రభుత్వం ద్వారా ఎంపిక చేసిందని ఆయన తెలిపారు. మొలుగు రాజుకు దళిత రత్న అవార్డు రావడం పట్ల గ్రామంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## సిపిఐ చైతన్య యాత్ర పోస్టర్ అవిష్కరణ



సైదాపూర్, ప్రభాతవార్త ః

మండల కేంద్రంలో సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో శనివారం చైతన్య యాత్ర పోస్టర్‌ను అవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బత్తుల బాబు మాట్లాడుతూ... బిజెపిని గద్దె దించండి - దేశాన్ని రక్షించండి అనే నినాదంతో ఈ యాత్ర కొనసాగుతుందని ఆయన తెలిపారు. ఈ నె 20వ తేదీన సైదాపూర్‌కు చేరుకుంటుందని, అదే రోజు సాయంత్రం బహిరంగ సభ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడా వెంకటరెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి, సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్, రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి గుంటి వేణు, జగిత్యాల జిల్లా కార్యదర్శి వెన్నం సురేష్‌లు హాజరవుతారని తెలిపారు. ఈ బహిరంగ సభకు సిపిఐ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు ఒడ్నాల వెంకటేష్, కొరిమి పద్మయ్య, జడల రాజేశం, భాషవేణి శ్రీనివాస్, రవి, కొమ్ముల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా నర్సయ్య



కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

2023-24సంవత్సరానికి గాను కోరుట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా బద్ది నర్సయ్య ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అడ్‌హాక్‌కమిటీ సభ్యులు నన్నపరాజు శ్రీనివాస్‌రాజు, ఆడెపు వినోద్, గంగాధరి శ్రీనివాస్‌లు తెలిపారు. ఉపాధ్యక్షునిగా కొంపల్లి సురేష్, ప్రధాన కార్యదర్శిగా బైరి విజయ్‌కుమార్, సహాయ కార్యదర్శి సుతారి శ్రీనివాస్, కోశాధికారిగా చిలివేరి రాజశేఖర్, క్రీడా, సాంస్కృతిక కార్యదర్శిగా ఎండి.ఎజాజ్, లైబ్రరీ కార్యదర్శి చింతకింది ప్రేమ్‌కుమార్, సీనియర్ ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా మచ్చ వెంకటరమణమూర్తి, తోట ఆంజనేయులు, వందన, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా వనతడుపుల అరుణ్ కుమార్, సంగ విజయసాయి, ఎండి.ఫసియొద్దీన్‌లు ఎన్నికయ్యారు.



## నీలి సైనికుల భారీ ప్రదర్శన

గోదావరిఖని, ప్రభాతవార్త.

విశ్వ మానవుడు, అణగారిన జాతుల ఆశా దీపం, రాజ్యాంగ నిర్మాత, నీలి వీరయోధుడు భారత రత్న డాక్టర్ బిఆర్.అంబేద్కర్ 132వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని రామగుండం పట్టణంలో శుక్రవారం రాత్రి నీలి సైనికులా భారీ ప్రదర్శన జరిగింది. పట్టణంలోని రైల్వే స్టేషన్ ఏరియా నుంచి అంబేద్కర్‌ను స్మరిస్తూ దళిత, బహుజన సంఘాల ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు మధ్య ర్యాలీ చేపట్టారు. ర్యాలీ ప్రారంభించిన అనంతరం దళిత సంఘాల నాయకులు ఇరికిల్ల రాజనర్సు, తగరపు శంకర్, ఇంజపురి పులేందర్, ఇరికిల్ల నర్సయ్య, వడ్డెపల్లి సురేష్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తామని తెలిపారు. దళితులు, బహుజనులు ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. అణగారిన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. వందలాది మంది అంబేద్కర్ వాదులు, నీలి సైనికులు, దళిత బహుజన సంఘాల యువ నేతలు నీలి జెండాలు చేతబూని మార్చ్ నిర్వహించారు. దళిత సంఘాల ఆట పాటలు అలరించాయి. వందలాది మంది దళిత యువసైన్యం జైభీమ్ నినాదాలతో రామగుండం పట్టణం మారుమోగింది. మూడు కిలోమీటర్ల మేర నీలి సైనికుల ర్యాలీ కొనసాగింది. అకాడ విన్యాసాలు ఆకట్టుకున్నాయి. అనంతరం కేక్ కట్ చేసి పంచారు. కార్యక్రమంలో భూష్పక సంతోష్, ఆసంపల్లి ఉదయ్ కిరణ్, కొండల రాజేందర్, భూష్పక సదానందం, రాయపాక సైనిష్ వర్మ, మనుమన్ల స్వామి, భూష్పక ప్రేమ్ కుమార్, కొత్తూరు రాము, అకాడ

# గోదావరి బ్రిడ్జీ ఆత్మహత్యలకు నిలయంగా మారడం దురదృష్టకరం

**- గోదావరి బ్రిడ్జిపై పెన్సింగ్ ఏర్పాటు చేయాలని సామాజిక కార్యకర్తల దీక్ష**

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖని వద్ద గోదావరి బ్రిడ్జిపై ఆహ్లాదకరమైన వాతావరణం ఉన్నప్పటికీ, ఆత్మహత్యలకు నిలయంగా మారడం దురదృష్టకరమని సామాజిక కార్యకర్త మద్దెల దినేష్ ఆరోపించారు. గోదావరి బిడ్జిపై పెన్సింగ్ ఏర్పాటు చేయాలని, ప్రజల ప్రాణాలను కాపాడాలని శనివారం ఉదయం 8గంటల నుంచి ఒక రోజు నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఫ్లకార్డులతో, నల్ల బెలూన్లతో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గోదావరి చూడనీకి ఎంతో అందంగా, ఆహ్లాదంగా ఉన్నప్పటికీ గోదావరి బ్రిడ్జిపై నుంచి కొంత మంది వ్యక్తిగత, కుటుంబ సమస్యల కారణంగా క్షణికావేశంతో నదిలో దూకి ఆత్మహత్య చేసుకుంటున్నారని అన్నారు. గత కొన్ని ఏళ్లుగా గోదావరి నదిపై పెన్సింగ్ ఏర్పాటు చేయాలని ఆందోళనలు, నిరసనలు తెలియజేసినప్పటికీ నగర పాలక సంస్థ స్పందించి కొన్ని నిధులు కేటాయించి, మరల నిలిపివేయడం దురదష్టకరమని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీన్ని బట్టి చూస్తే ప్రజాప్రతినిధులకు ప్రజల ప్రాణాలంటే పట్టింపు లేదా అని ప్రశ్నించారు. యుద్ధప్రాతిపదికన నెల రోజుల్లో పెన్సింగ్ పనులు ప్రారంభించాలని, లేకపోతే దశల వారీ ఆందోళనలకు శ్రీకారం చుడుతామని, పెన్సింగ్ వేసేంత వరకు రాజకీయ పార్టీలకు అతీతంగా, స్వ చ్ఛంద సంఘాల ఆధ్వర్యంలో కూడా పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని ఈ సందర్భంగా పాలకులను హెచ్చరించారు. కార్యక్రమంలో సామాజిక కార్యకర్తలు రేణిగుంట్ల నరేంద్ర, బూడిద హర్ష, సిహెచ్.వివేక్, వెంకటేష్, నివాస్, కార్తీక్, రాజు, వెంకటేష్ తదితరులున్నారు.

# 11వ వేతన ఒప్పందాన్ని పూర్తి చేయాలి

**- సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్ర.కా మంద**

గోదావరిఖని, ప్రభాతవార్త.



11వ వేతన ఒప్పందాన్ని వెంటనే పూర్తి చేయాలని సిఐటియు అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జెబిసిసిఐ సభ్యులు మంద నర్సింహా రావు, అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి డిమాండ్ చేశారు. సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 11వ గనిపై ఆర్జీ 1 ఉపాధ్యక్షులు ఆరెపల్లి రాజమౌళి అధ్యక్షతన శనివారం జరిగిన గేట్ మీటింగ్‌లో వారు మాట్లాడారు. 11వ వేతన ఒప్పందం ఆలస్యానికి పూర్తి బాధ్యత కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానిదేనని అన్నారు. బిజెపి ప్రభుత్వం రెండవ సారి అధికారంలోకి వచ్చిన తరువాత కార్మికుల పైన దాడి జరుగుతుందని, డిపిఈ గైడ్ లైన్స్ పేరుతో వేతన ఒప్పందాలను ఆలస్యం చేయడం, డిఎలో నష్టం చేయడం, కార్మిక చట్టాలను మార్చడం జరుగుతుందని అన్నారు. వీటన్నింటిపై సిఐటియు కార్మిక వర్గం కోసం పోరాడుతుందని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు మెండే శ్రీనివాస్ , ఆరెపల్లి రాజమౌళి, జెళ్ల గజేంద్ర, అన్నం శ్రీనివాస్, ఇప్పల్లపల్లి సతీష్, మొగిలి, మహేందర్, మునుకుంట్ల రామన్న, తిరుపతి రెడ్డి, శివరాం రెడ్డి, రాజేందర్ రెడ్డి, జి.సుమన్, కుమార్ కార్మికులున్నారు.

## మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు అంబేడ్కర్ విగ్రహాన్ని బహుకరించిన జడ్పీచైర్మన్

మంథని - ప్రభాతవార్త



హైదరాబాద్ నడిబొడ్డున ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన భారతరత్న బిఆర్ అంబేడ్కర్ 125 అడుగుల విగ్రహాన్ని అవిష్కరణలో కీలక పాత్ర పోషించిన సంక్షేమ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను శనివారం జడ్పీ చైర్మన్ పుట్ట మధు హైదరాబాద్‌లోని మినిస్టర్స్ క్వార్టర్స్ లో కలసి అంబేడ్కర్ విగ్రహాన్ని బహుకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఆకాశమే హద్దుగా ఏర్పాటు చేసిన అంబేడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయటంలో మంత్రి కొప్పుల ఈశ్వర్ ఎంతో కృషిచేశారని ఈ సందర్భంగా ఆయన అన్నారు.

## రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ చైర్మన్‌ను సన్మానించి చల్లా నారాయణరెడ్డి

మంథని - ప్రభాతవార్త



తెలంగాణ ఉద్యమకారుడు రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్‌గా నియమితులై శనివారం ప్రమాణస్వీకారం చేసిన గెల్లు శ్రీనివాస్‌యాదవ్‌ను రాష్ట్ర బిఆర్ఎస్ నాయకుడు కాటారం సింగిల్‌విండో చైర్మన్ చల్లా నారాయణరెడ్డి సన్మానించారు. హైదరాబాద్‌లోని జల విహార్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన గెల్లు శ్రీనివాస్‌ను అభినందించి శాలువతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, వివిధ కారొ ్పరేషన్ల చైర్మన్లు పాల్గొన్నారు.

## దళిత రత్న అవార్డు అందుకున్న కాంపెల్లి

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంపల్లి సతీష్ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏప్రిల్ 14న ఇచ్చే దళిత రత్న అవార్డుకు ఎంపికై అందుకున్నారు. హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో శనివారం తెలంగాణ మహనీయుల జయంత్యు త్సవ కమిటీ రాష్ట్ర చైర్మన్ మేడిపాపయ్య, వర్కింగ్ చైర్మన్ శ్రీనివాస్, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు చెన్నయ్య చేతుల మీదుగా కాంపల్లి సతీష్ దళిత రత్న అవార్డు అందుకున్నారు. కాంపల్లి సతీష్ దళిత, బడుగు, బలహీన వర్గాల ప్రజల సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న కృషికి, మహనీయుల పేద మీదు చేస్తున్న సేవా కార్యక్రమాలకు, సమస్యల పరిష్కారంలో ప్రజలను చైతన్య పరచడం పట్ల వారి సేవలను గుర్తిస్తూ రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్, జయంత్యుత్సవాల కమిటీ నాయకులు ఆయనను ఈ అవార్డుకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ తన సేవలను గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేసి, అందజేయడం తనకు మరింత ఉత్సవాన్ని తెచ్చిందని అన్నారు. తనను ఈ అవార్డుకు ఎంపిక చేసిన మంత్రి కొప్పుల ఈశ్వర్, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్, పెద్దపల్లి ఎంపీ వెంకటేష్ నేత, సహకరించిన మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, అంబేద్కర్ సంగం నాయకులు మామిడిపల్లి బాపయ్య, బొంకూరి మధు, కొంకటి లచ్చన్న, మైస రాజేష్, లంక సదయ్యతోపాటు పలువురికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపిన జడ్పిటిసి

గోదావరిఖని, ప్రభాతవార్త.



తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన గెల్లు శ్రీనివాస్ యాదవ్‌కు పాలకుర్తి జడ్పిటిసి, బిఆర్ఎస్ నాయకురాలు కందుల సంధ్యారాణి పోచం దంపతులు శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్‌లో శనివారం జరిగిన వారి ప్రమాణ స్వీకార మహోత్సవంలో జడ్పిటిసి కందుల సంధ్యారాణి పోచం పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన గెల్లు శ్రీనివాస్ యాదవ్‌కు పాలకుర్తి జడ్పిటిసి, బిఆర్ఎస్ నాయకురాలు కందుల సంధ్యారాణి పోచం దంపతులు పూలబొకే అందజేసి, శాలువా కప్పి సన్మానించారు.




## వ్యాసరచన పోటీ విజేతలకు బహుమతులు అందజేసిన న్యాయమూర్తి

మంథని - ప్రభాతవార్త



భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరిం చుకుని వివిధ పాఠశాలల విద్యార్థులకు నిర్వహించి వ్యాస రచనపోటీల్లో విజేతలకు శనివారం మంథని కోర్టులో న్యాయవిజ్ఞా న సదస్సులో సీనియర్ సివిల్ జడ్జి భారతి బహుమతులు అందించారు. ఈ సందర్భంగా న్యాయ మూర్తి మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలో ప్రజలందరికి సమాన హక్కులు, బాధ్యతలు కలి ్పంచారని వీటిన ఉపయోగించుకుని సమాజంలో అసమానతలను రూపు మాపాలని అన్నారు. బార్‌అసోషియేషన్ ఉపాధ్యక్షుడు రఘోత్తం రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగంలోని అంశాలను ప్రజలు తెలుసుకొని విజ్ఞా న వంతులు కావాలని అంబేద్కర్ కుల రహిత సమాజం కోసం కృషిచేశాడని ఆయన అన్నారు. ఈ కార ్యక్రమంలో న్యాయవాదులు సదన్‌కుమార్, శశిభూషణ్‌కాచే తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి శుక్లం శస్త్రచికిత్సలు విజయవంతం

మంథని - ప్రభాతవార్త




మంథని మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 14మందికి లయన్స్ క్లబ్ విజన్ కేర్ వ ్యవస్థాపక అధ్యక్షుడు పూదరి దత్తాగౌడ్ ఆధ ్వర్యంలో ఉచిత కంటి శుక్లం శస్త్ర చికిత్సలను చేయించారు. శనివారం వారిని క్షేమంగా మంథనికి తీసుకవచ్చి వారి గ్రామాలకు పంపించారు. ఆపరేషన్లు చేయించుకున్నవారిని మంథని నుండి వీరిని కరీంనగర్‌లోని రేకుర్తి కంటి ఆసుపత్రిలో ఉచితంగా కంటిశుక్ల శస్త్ర చికిత్సలు చేయించటంతో పాటు వారికి ఉచితంగా రవాణా,బోజన వసతి కల్పించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మంథని విజన్ ఐ కేర్ రాయల్ అప్టికల్ ్స నిర్వాహకులు లయన్ గౌస్ హుస్సేన్, శంషీర్ పాల్గొన్నారు.

## సకాలంలో పత్తిని మార్కెట్ యార్డ్‌కు తీసుకు రావాలి

**- జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



పెద్దపల్లి మార్కెట్ యార్డ్‌కు పత్తిని తీసుకొని వచ్చే రైతులు పత్తిలో 12శాతం మించకుండా తేమ ఉండే విధంగా చూసుకోవాలని, 8.30 గంటల లోపే పత్తిని మార్కెట్ యార్డ్‌కు తీసుకు రావాలని జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి ఒక ప్రకటనలో కోరారు. గేట్ వద్ద తేమ కొలిచే యంత్రంతో పత్తి తేమ శాతం చూపబడుతుందని, 12శాతం మించి తేమ ఉంటే పత్తి వాహనాలను తిరిగి వాపస్ పంపించడం జరుగుతుందని, ఎట్టి పరిస్థితుల్లోనూ అధిక తేమ ఉన్న పత్తిని మార్కెట్ యార్డ్‌లో కొనుగోలు చేయరని తెలిపారు. రైతులు ఈ విషయాన్ని గమనించి, క్రయ విక్రయాలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సహకరించాలని కోరారు.

# ప్రధాని చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు తెలపాలి

**- గుజ్జుల రామకృష్ణారెడ్డి**

**ఓదెల, ప్రభాత వార్త:**

ఓదెల మండలం కొలనూర్ గ్రామంలో బిజెపి బూత్ స్థాయి స్వశక్తి సంపర్క్ అభియాన్ కార్యక్రమం బిజెపి మండల అధ్యక్షులు శనిగరపు రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి, నేరేళ్ళ మాజీ ఎమ్మెల్యే కాసిపేట లింగన్న లు హాజరైన్నారు. గుజ్జుల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.... దేశంలో నరేంద్ర మోదీ పేద ప్రజల కోసం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు తెలపాలని, ప్రతి బూత్ లో 22 మంది తో బూత్ కమీటీలు ఏర్పాటు చేయాలని వారిని కార్యోన్ముఖులను చేయాలని మనం బూత్ లో గెలిస్తే పంచాయతీ నుండి పార్లమెంట్ వరకు గెలుపొందుతామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అవినీతి ప్రభుత్వం నడుస్తుందని అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వం అని, అందుకే రాబోయే ఎన్నికల్లో కేసీఆర్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని అన్నారు. రాష్ట్రంలో



రాబోయే ప్రభుత్వం బిజెపి ప్రభుత్వం అని, బిజెపి వైపు ప్రజలు చూస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ అధ్యక్షులు మీస అర్జున్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కర్రె సంజీవ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఆది కేశవ రావు, తాజ్, కుక్కల మహేందర్, పుల్ల సదయ్యా, పృద్వీరాజ్, వీరాస్వామి, అక్షయ్, బిక్షపతి, శ్రీకాంత్, సునీత, ప్రమీల, లక్ష్మి, రాజేందర్, నర్సింహ చారి, గోపాల్ రెడ్డి, మధుసుయ్య, వెంకటేష్, చర్లపల్లి రాజు, రవి, సతీష్ యాదవ్, సమ్మయ్య, వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

## మల్యాల లో రంజాన్ కానుకలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**మల్యాల, ప్రభాత వార్త:**

మల్యాల మండలంలోని ముస్లీం సోదరులకు రంజాన్ పర్వదినం పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం కానుకలను శనివారం సాయంత్రం ఓ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అందజేశారు. అనంతరం ముస్లీం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మల్యాల జడ్పిటిసి కొండపలకల రామ్ మోహన్ రావు, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు మిట్టపల్లి సుదర్శన్, వ్యవసాయ మార్కెట్ కమిటి ఛైర్మన్ కోరండ్ల నరేందర్ రెడ్డి, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు జనగాం శ్రీనివాస్, తహశీల్దార్ సుజాత, మల్యాల, పోతారం, నూకపల్లి సింగిల్ విండో చైర్మన్లు ముత్యాల రామ్ లింగారెడ్డి, ఐలువేని సాగర రావు, బోయినపల్లి మధుసూదన్ రావు, ముత్యంపేట సర్పంచ్ బద్దం తిరుపతి రెడ్డి, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు అజారుద్దీన్ పాల్గొన్నారు.

## రంజాన్ కానుకల పంపిణీ పై సమావేశం



**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**

రంజాన్ పండుగ సందర్భంగా ప్రభుత్వం ఏటా పేద ముస్లీంకు రంజాన్ కానుకలు పంపిణీ చేస్తోంది. ఈ క్రమంలో మండలానికి వచ్చిన కానుకల పంపిణీ విషయమై లబ్ధిదారుల ఎంపిక కోసం ముస్లీం మత పెద్దలతో తహశీల్దార్ రాజ్ కుమార్ శనివారం సమావేశం నిర్వహించారు. మండలానికి వచ్చిన కానుకలు, లబ్ధిదారుల ఎంపిక, పంపిణీ తేదిపై చర్చించారు.

## సెక్రటరీ,ఫుడ్ కమీషనర్‌కు విద్యార్థి ఫిర్యాదు

### -దేవంపల్లి గురుకులంలో భోజనం సరిగా పెట్టడంలేదు

**మానకొండూర్, ప్రభాతవార్త :**

మండలంలో దేవంపల్లి తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేసి, నీట్, ఎంసెట్ కోచింగ్ తీసుకుంటున్న ఓ విద్యార్థి గురుకులంలోని అసౌకర్యాల పట్ల సెక్రటరీ ఫుడ్, కమీషనర్ కార్యాలయంకు వాట్సప్ ద్వారా శనివారం ఫిర్యాదు చేశారు. దేవంపల్లి గురుకులంలో రుచికరమైన భోజనాన్ని పెట్టడం లేదని ఓ విద్యార్థి ఆవేదన వ్యక్తం చేస్తూ వాట్సాప్ ద్వారా పంపించిన మెస్సేజ్‌కు స్పందించిన సెక్రటరీ ఫుడ్ కమీషనర్ ఆహారభద్రత కమీషనర్ సభ్యుడు ఓరుగంటి ఆనంద్‌కు సమాచారం అందించారు. గురుకుల పాఠశాలోని ఓ విద్యార్థి వాట్సాప్ ద్వారా పంపించిన ఫిర్యాదు మేరకు జిల్లా కలెక్టర్‌కు సమాచారం అందించి జిల్లా అధికారులచే దేవంపల్లి గురుకులంలో విచారణ చేపట్టి వారం రోజుల్లో నివేధికను అందించాలని ఓరుగంటి ఆనంద్ తెలిపారు.

## టూరిజం ఛైర్మన్ కు శుభాకాంక్షలు తెలిపిన నేతలు



**వీణవంక, ప్రభాత వార్త:**

రాష్ట్ర టూరిజం ఛైర్మన్ గెల్లు శ్రీనివాస్ పదవి ప్రమాణ స్వీకరానికి తరలివెళ్ళిన వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన కొమ్మిడి రాకేష్ రెడ్డి సైన్యం వ్యవస్థాపకుడు పోతారావేన సతీష్, మల్లిఖార్జున్ రెడ్డి తో పాటు తదితరులు శనివారం హైదరాబాద్ తరలివెళ్ళి ఛైర్మన్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## ఊటూర్‌లో స్వశక్తికరణ్ అభియాన్



**మానకొండూర్, ప్రభాతవార్త :**

మండలంలోని ఊటూర్ గ్రామంలో బీజేపీ ఆధ్వర్యంలో స్వశక్తి కరణ్‌అభియాన్ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు రాపాక ప్రవీణ్ పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను ఇంటింటికి ప్రచారం చేస్తూ ప్రజలను చైతన్యవంతులను చేయాలని పిలుపునిచ్చారు. కార్యకర్తలు బూతుస్థాయిలో ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని ఎన్నికలు ఎప్పుడు వచ్చిన ఎదుర్కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శక్తి కేంద్ర ఇంచార్జ్ పోచంపల్లి శ్రీనివాస్, మచ్చ రవీందర్, తోకల శ్రీనివాస్‌రెడ్డి, గంగాదేవి శ్రీనివాస్, నరేష్, కిషోర్, కనుకుంట్ల ఆంజనేయులు, కనుకుంట్ల సురేష్, సింగారపు రాకేష్, తిరుపతి, సిరిశెట్టి వీరయ్య, శివనాథ్, అజయ్ పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి ఆలయానికి విరాళం



**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**

మన్నెంపల్లి గ్రామానికి సంబంధించిన ముదిరాజ్ కుల సంఘం సభ్యులు నూతనంగా నిర్మించుకుంటున్న పెద్దమ్మ తల్లి దేవాలయం కోసం తన వంతు సహాయంగా తిమ్మాపూర్ ఎంపిపి కేతిరెడ్డి వనిత దేవేందర్ రెడ్డి ఆలయ నిర్మాణానికి 20వేల రూపాయలను అందించారు. వాటిని మన్నెంపల్లి ఉప సర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్ ముదిరాజ్ కుల సంఘం అధ్యక్షులు, సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా కేతిరెడ్డి వనిత దేవేందర్ రెడ్డికి, ముదిరాజ్ కులస్థులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బినపెల్లి మొండయ్య, రైతు బంధు అధ్యక్షులు నాంపల్లి శంకరయ్య, బిఆర్ఎస్ నాయకులు కొలిపాక రాజమొగిళి, బినపల్లి శ్రీనివాస్, బినపల్లి బాలయ్య, కొలకని సాయిలు, బౌతు గంగాధర్, గుంటి రాములు, దుర్గం జంపయ్య, నాంపల్లి జగన్, కోయాడ సమ్మయ్య, పోతుగంటి సంపత్, కొలకాని సాగర్, శేఖర్, కనక రాజేశం, పర్నంది తిరుపతి, ముదిరాజ్ కుల సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న పోత్కపల్లి ఎస్ఐ మహేందర్ యాదవ్



**ఓదెల, ప్రభాత వార్త:**

ఓదెల మండలం మడక గ్రామంలో ఇటీవల గుండెపోటుతో మరణించిన మ్యాకల సదయ్య కుటుంబానికి 5వేల రూపాయల నగదు 50 కిలోల బియ్యం నెలకు సరిపడ నిత్యావసర సరుకులు ఎస్ఐ మహేందర్ యాదవ్ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ... సదయ్య గుండెపోటుతో మరణించడం చాలా బాధకరమని అతనికి నలుగురు కూతుళ్ళూ అని తెలిసి మనసు చలించిపోయిందని, అందుకే తన వంతుగా కొంత ఆర్థిక సహాయం, బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశానని అన్నారు. ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నిరుపేద కుటుంబానికి దాతలు సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్, నోముల ఇంద్రా రెడ్డి, క్రాంతి కుమార్, లింగమూర్తి, శంకరయ్య, నరేష్, వెంకటేష్, విపివో రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వేగురుపల్లి శాలివాహన సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్

**మానకొండూర్, ప్రభాతవార్త :**



మండలంలోని వేగురుపల్లి గ్రామ శాలివాహన సంఘం (కుమ్మరి)నూతన అధ్యక్షుడు పోచంపల్లి శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు శనివారం తెలిపారు. నూతనంగా ఎన్నికైన బీజేపీ నాయకుడు పోచంపల్లి శ్రీనివాస్‌ను బీజేపీ మండల అధ్యక్షుడు రాపాక ప్రవీణ్ ఘనంగా సన్మానం చేసి అభినందించారు. కుమ్మరి సంఘం అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆసరి రమేష్‌యాదవ్, పబ్బతి సంపత్‌రెడ్డి, రాపాక అశోక్, జంగం మధు, సుంకు అజయ్‌కుమార్, కొల్లూరి విజయకాంత్, శ్యామ్ పాల్గొన్నారు.

# చలివేంద్రం ప్రారంభం..

**-మైత్రి గ్రూప్ చైర్మన్ కొత్త జయపాల్‌రెడ్డి సౌజన్యంతో మరో రెండు చలివేంద్రాలు**

**-చలివేంద్రాన్ని ప్రారంభించిన కార్పొరేటర్‌లు, మిత్రమండలి సభ్యులు**



**కరీంనగర్‌టౌన్, ప్రభాతవార్త :** ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకుని ప్రయాణీకుల ఇబ్బందులను తెలుసుకున్న మైత్రి గ్రూప్ చైర్మన్ కొత్త జయపాల్‌రెడ్డి కరీంనగర్‌లోని ప్రధాన కూడళ్లలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఇటీవల కోర్టు చౌరస్తాలో, శనివారం ఎస్‌ఆర్‌ఆర్ కళాశాల వద్ద, నాక చౌరస్తా వద్ద చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. జయపాల్ మిత్రమండలి ఆధ్వర్యంలో ఇలా నగరంలోని 15 చోట్ల చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని జయపాల్‌రెడ్డి తెలియజేశారు. కరీంనగర్ ఎస్‌ఆర్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల బస్టాఫ్ వద్ద మైత్రి గ్రూప్ చైర్మన్ కొత్త జయపాల్‌రెడ్డి సౌజన్యంతో మిత్రమండలి ఆధ్వర్యంలో మరో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని శనివారం స్థానిక కార్పొరేటర్ బండ సుమా రమణారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ.. డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థులే కాకుండా, ప్రయాణి కులు ఈ చలివేంద్రాన్ని వినియోగించుకోవాలని సూచిం చారు. కరీంనగర్ నియోజకవర్గంలో అనేక సామాజిక సేవ కార్యక్రమాలు చేస్తున్న మైత్రి గ్రూప్ చైర్మన్ కొత్త జయపాల్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. రానున్న కాలంలోను మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తారన్న ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా కరీంనగర్ నాకా చౌరస్తాలో కొత్త పయపాలన్న మిత్రమండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సవేరా ఆరిఫ్ జాబ్రీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మైత్రి ఛానల్ ఎండీ సుజన్‌రావు, మిత్రమండలి సభ్యులు అక్కినపల్లి నాగరాజు, వెంకట్‌రెడ్డి, అనితరెడ్డి, అడిచర్ల శ్రీనివాస్, వైద రామానుజం, వాసనేని శ్రీనివాస్, బీరెడ్డి కర్ణాక్షర్‌రెడ్డి, శేఖర్, కిషణ్, శ్రీకాంత్, మిత్రమండలి సభ్యులు గుర్రం రాజిరెడ్డి, కరీం, అయూబ్ ఓ సామా, అంజర్‌లాలు, మాజీ కార్పొరేటర్ లింగంపెల్లి శ్రీనివాస్, సవేరా టీం సభ్యులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఇండ్ల స్థలాల కోసం టిడబ్ల్యూజేఎఫ్ సంతకాల సేకరణ

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కమిటీ(టిడబ్ల్యూజేఎఫ్) పిలుపుమేరకు ఈనెల 17న జిల్లా వ్యాప్తంగా అన్ని మండల, నియోజకవర్గ, జిల్లా కేంద్రాల్లో జర్నలిస్ట్‌ల సంతకాల సేకరన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు కొమ్మెర తిరుపతిరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం కరీంనగర్‌లోని యూనియన్ కార్యాలయంలో సన్నాహాక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జర్నలిస్టుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. గత తొమ్మిది సంవత్సరాలనుండి అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తానని చెప్పి, నాన్చుడు ధోరణిని అవలంభిస్తుందని అన్నారు. ఈ నేపథ్యంలో ఈనెల 17 సోమవారం రోజున సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామనీ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు పాల్గొని సంతకాల సేకరణ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నల్లగొండ సత్తయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గాదె కరుణాకర్‌రావు, జిల్లా జాయింట్ సెక్రటరీ నరేష్, యూనియన్ సభ్యులు రాంప్రసాద్, సంపత్, శంకర్‌పాల్గొన్నారు.



# పాఠశాలలో వార్షిక క్రీడల బహుమతుల ప్రదానోత్సవం



**కరీంనగర్ ఎడ్యూకేషన్ ప్రభాతవార్త:** స్థానిక పద్మనగర్‌లోని పారమిత హెరిటేజ్ పాఠశాలలో 2022-23 విద్యాసంవత్సరంలో నిర్వహించిన వివిధ క్రీడలలో భాగంగా గెలుపొందిన విద్యార్థులకు శనివారం బహుమతులు ప్రధానం చేశారు. క్రీడలలో భాగంగా పాఠశాలలోని విద్యార్థులను సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ విభాగాలుగా విభజించి కబడ్డీ, ఖోఖో, అథ్లెటిక్స్, క్యారమ్స్, చెస్, వాలీబాల్ వంటి క్రీడలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు పత కాలు, బహు మతులు, సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు. క్రీడలలో గెలుపొందిన విద్యార్థులను పాఠ శాల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాదరావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. విద్యార్థుల జీవితంలో క్రీడలు ముఖ్యపాత్ర పోషిస్తాయని, విద్యార్థులు శారీరకంగా, మాన సికంగా దృఢంగా తయారవ్వడానికి క్రీడలు ఎంతో ఉపయోగ పడతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులచే ప్రదర్శించబడిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకు న్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ రశ్మిత, ప్రసూన, అనూకర్ రావు, రాకేష్, వినోద్ రావు, వియూఎం ప్రసాద్, ప్రిన్సిపాల్ సంజయ్ భట్టాచార్య, ప్రోగ్రాం హెడ్ గోపికృష్ణ, సమన్వయకర్తలు లక్ష్మిదీప్తి, రబీంద్ర పాత్రో, హరిప్రియ, విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# చలి వేద్రం ప్రారంభం

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త** రాజన్న సిరిసిల్ల జిల్లా న్యూస్ పేపర్ ఏజన్సి అసోసియోషన్ యూనియన్ అధ్వర్యంలో కోర్టు అవరణలో చలివేంద్రంని బార్ అసోసియెషన్ అధ్యక్షుడు కోడి లక్ష్మణ్ శనివారం ప్రారంబించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ కోర్టుకు వచ్చిన వారికి దాహర్తి తీర్చడానికి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పేపర్ ఏజెన్సి అసోసియెషన్ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్, ఉపాధ్యాక్షలు పిస్కా సాయి కుమార్, ప్రధాన కార్యదర్శి పోచంపల్లి రాజు, కోశాధికారి బొద్దుల బాలకృష్ణ, గౌరసలహాదారులు బైరి దేవదాసు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఫుడ్ ఫెస్టివల్ ట్రెడిషనల్ డే



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని వికాస్ డిగ్రీ కాలేజి ప్రిన్సిపల్ దిడ్డి శ్రీనివాస్ అధ్వర్యంలో ఫుడ్ ఫేస్టివల్, సంస్కృతి ట్రెడిషనల్ కార్యక్రమాన్ని శనివారం ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్నికి ముఖ్య అతిధిగా మున్సిపల్ చైర్‌ఫర్సన్ జిందం కళ హజరయ్యారు. విద్యార్థులు తయారు చేసిన వంటకాలను పరిశీలించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ మాట్లాడుతూ విద్యార్థులకు సంస్కృతిపై తెలంగాణ వంటలను నేర్పించడం గొప్పతనం అన్నారు. ఆరోగ్యవంతమైన తెలంగాణ ద్యేయంగా ప్రభుత్వం సిరి ధాన్యల యొక్క అవశ్యకతను తెలియాజేయడం జరుగుతందని అన్నారు. నేటి అధునిక మానవ జీవితంలో బాల్యం స్ధాయి నుండి అచార వ్యవహార సాంప్రాదాయం, పౌష్టికాహారాం వంటల యొక్క గొప్పతనం పిల్లలకు తెలియాల్సిన అవసరం ఎంతో ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అరుణ, మాదవి, లత, వనజ తదితరులు పాల్గొన్నారు.

# పేట భాస్కర్‌కు దళితరత్న అవార్డు



**కోరుట్ల, ప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏటా ఎంతో ప్రతిష్టాత్మకంగా అందజేసే దళితరత్న అవార్డుకు పట్టణానికి చెందిన ప్రజా సంఘాల జేఏసీ, అంబేడ్కర్ యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు పేట భాస్కర్ ఎంపికయ్యాడు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జరిగిన బాబాసాహెబ్ బిఆర్. అంబేడ్కర్ 125అడుగుల భారీ విగ్రహావిష్కరణ, 132వ జయంతోత్సవాల సందర్భంగా జయంతోత్సవాల కమిటీ చైర్మెన్ మేడి పాపయ్య ఈ అవార్డును భాస్కర్‌కు అందజేసి, సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే భాస్కర్ దళిత బహుజన అణగారిన వర్గాల పక్షాన ఉద్యమిస్తున్నారని, 1992లో బహుజన విద్యార్థి ఫెడరేషన్ కరీంనగర్ జిల్లా కన్వీనర్‌గా ప్రారంభమైన ఉద్య ప్రస్థానం గత 30సంవత్సరాలుగా కొనసాగుతుందన్నారు. అవార్డు అందుకున్న భాస్కర్‌ను రాష్ట్ర కమిటీ చైర్మెన్ మేడి పాపయ్య, జంగ శ్రీనివాస్, వైస్ చైర్మెన్ బొలుమాల శ్యామ్, తాళ్లపల్లి రవి, సక్కి విజయ్‌లు అభినందించారు.

# పేదలకు ఇళ్ల స్థలాల కోసం ధర్నా



**కోరుట్ల, ప్రభాతవార్త** పేద ప్రజలకుఏ 100గజాల ఇళ్ల స్థలాల కోసం సంగెం రోడ్ జమ్మిగద్దె వాగు వద్ద గత 6రోజులుగా సీపీఎం ఆధ్వర్యంలో జరుగుతున్న ధర్నా కార్యక్రమం ఉదయం 9గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు నిర్వహిస్తున్నారు. ఈ సదర్భంగా తిరుపతి నాయక్ మాట్లాడుతూ ఎప్పటి లాగే ఈ రోజు సైతం 4గంటల వరకు నిరసన కార్యక్రమం ముగించుకొని తన ద్విచక్రవాహనంపై కోరుట్లకు తిరిగి వెళ్తుండగా ఓ కౌన్సిలర్ భర్త సుమారు 20మందితో కలిసి తమపై కర్రలతో దాడి చేశారన్నారు. ఈ సంఘటనకు పాల్పడిన బాధ్యులపై చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీసు స్టేషన్ ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

# అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

**కాల్వశ్రీరాంపూర్,(ప్రభాతవార్త) :**
పురుగుల మందు తాగి రైతు ఆత్మహత్యకు చేసుకున్న సంఘటన మండలంలోని గంగారం గ్రామంలో చోటుచేసుకుంది.పోలీసులు మృతుని కుటుంబ సభ్యులు చెప్పిన వివరాల ప్రకారం గంగారం గ్రామానికి చెందిన రైతు చల్లా సమ్మిరెడ్డి,అతనికి గతంలో అప్పులు కాగా ఉన్న ఐదు ఎకరాల భూమిని అమ్ముకున్నాడు. అదే గ్రామానికి చెందిన ఒక రైతు వద్ద ఎకరం భూమి తీసుకొని వరి పంట వేశాడు. సీడ్ వరి పంట వేయగా పంట సరిగా లేకపోవడంతో ఐదు ఎకరాలు అమ్మిన పూర్తిగా అప్పులు తీరక తిరిగి అప్పులు చేసి కౌలుకు తీసుకొని సీడ్ వరి పంట వేసిన సరిగా లేకపోవడంతో చేసిన అప్పులు తీరవని తీవ్ర మనస్థాపానికి గురై తన పంట చేనులోనే పురుగుల తగడు.అతి గమనించిన తోటి రైతులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించి,పురుగుల మందు తాగిన సమ్మిరెడ్డిని కాల్వశ్రీరాంపూర్



ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స జరిపించి,వైద్యం కోసం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృత్యువాత పడ్డాడు. మృతునికి భార్య సరోజన, కుమారుడు, కూతరు ఉన్నారు. ఎస్సై రాజవర్ధన్ మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మె నోటీస్

**కాల్వశ్రీరాంపూర్,(ప్రభాతవార్త) :**



మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శనివారం జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీవో రామ్మోహన్ చారికి సమ్మె నోటీసు అందజేశారు. ఉద్యోగంలో చేరి నాలుగు సంవత్సరాలు గడుస్తున్న ఇంతవరకు ప్రభుత్వం రెగ్యులర్ చేయకపోవడంపై ఎంపీడీవోకు సమ్మె నోటీసిస్తున్న గ్రామ కార్యదర్శులు తెలిపారు.రాష్ట్ర పంచాయతీ కార్యదర్శుల సంఘం పిలుపు సమ్మె చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

## ఆలయానికి విరాళం అందజేసిన దాతలు

**కొడిమ్యాల,(ప్రభాతవార్త) :**
జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీవెంకటేశ్వరస్వామి ఆలయ పునఃనిర్మాణమునకు ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లా లింగ సముద్రం మండలానికి చెందిన తమ్మిశెట్టి వెంకటేష్ (మేస్త్రీ)-వాణీల సంతానం లక్ష్మీచైత్ర,చందన,ధరణీల కుటుంబం వ్యాపార రీత్యా కొడిమ్యాల 8 సంవత్సరాల క్రితం వచ్చి స్థిరపడినారు.వీరు ఆలయ నిర్మాణానికి శాశ్వత చందాదారులుగా రూ.25 వేలు విరాళంగా అందజేశారు.దాతలకు అర్చకులు నాగరాజు రమేష్ ఆశీర్వదించి స్వామివారి మంగళ శాసనములు అందజేసినారు.ఆలయ నిర్మాణానికి ఆర్థికంగా సహకరించిన దాతల కుటుంబానికి గ్రామస్తుల తరఫున,ఆలయ కమిటీ తరఫున,భక్తుల తెలియజేయడం జరిగింది.

## పిడిఎస్ బియ్యం పట్టివేత

**వెల్గటూర్,(ప్రభాతవార్త) :**



జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం రాజారాంపల్లి సమీపంలో శుక్రవారం పెట్రోలింగ్ చేస్తున్న సమయంలో పంచర్ అయి ఉన్న ఆటోను పరిశీలించగా పిడిఎస్ బియ్యం ఉండడంతో అట్టి ఆటోను పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారించగా రాజారాంపల్లికు చెందిన చింతల శ్రీనివాస్‌కు చెందినదిగా తెలిసింది.అందులో దాదాపు 10 క్వింటాళ్ల బియ్యం ఉన్నట్లు అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు.

## అంబేద్కర్ జయంతిని మేమే చేశామని చెప్పుకోవడాన్ని ఖండిస్తున్నాము

**ఎలిగేడు,(ప్రభాతవార్త) :**



ఏప్రిల్ 14న శుక్రవారం ధూళికట్ట గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని సర్పంచి మేమే చేసినట్లు చెప్పుకోవడాన్ని ఖండిస్తున్నామని ధూళికట్ట డాక్టర్ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు అన్నారు. శనివారం విలేకరితో మాట్లాడుతూ అంబేద్కర్ యూత్ సభ్యులు చందాలు వేసుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారని గ్రామానికి ప్రథమ పౌరురాలుగా జయంతి కార్యక్రమానికి ఆహ్వానం చేశామే తప్ప విజయవంతనికి సర్పంచికి ఏ సంబంధం లేదని మేమే చేసినట్లు చెప్పుకోవడానికి ఖండిస్తున్నామన్నారు.

## పద్మశాలి సంఘం గ్రామ శాఖ అధ్యక్షుడిగా ఆడెపు

**ఎలిగేడు,(ప్రభాతవార్త) :**
ఎలిగేడు మండలం సుల్తాన్‌పూర్ పద్మశాలి సంఘం గ్రామశాఖ ఎన్నికలను ఎలిగేడు మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు మామిడాల రమేష్ ఆధ్వర్యంలో శనివారం ఎన్నుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. గౌరవాధ్యక్షుడుగా ఆడెపు కనయ్య,గ్రామశాఖ అధ్యక్షుడిగా ఆడెపు కుమార్,ఉపాధ్యక్షుడిగా ఆడెపు రమేష్,ప్రధాన కార్యదర్శిగా పోలు రాజేశం,సహాయ కార్యదర్శిగా అడిగొప్పుల మల్లేశం,కోశాధికారిగా అడిగొప్పుల చిరంజీవి,కార్యవర్గ సభ్యులుగా బూర్ల మార్కండేయ వేముల కనకయ్య,ఆడేపు మహేష్,కొండ రవి,ఆడేపు వెంకటేశం,వడ్లాల శ్రీనివాసులు ఎన్నుకున్నట్లు ప్రకటించారు.

## జగిత్యాల ఎమ్మెల్యేను కలిసిన చింధు కులస్తులు


**జగిత్యాల బ్యూరో,(ప్రభాతవార్త) :**



జగిత్యాల పట్టణానికి చెందిన చిందు కులానికి చెందిన యక్షగాన కళాకారులు జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌ను ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో కలిసి దళితులతో అత్యంత వెనుకబడిన చిందు కులస్తులకు ఎలాంటి జీవనోపాధి లేదని,అద్దె ఇంట్లో ఉంటూ జీవనం కొనసాగిస్తున్నామని ప్రభుత్వ పథకాలలో న్యాయం చేయాలని,సంఘ భవనానికి నిధులు కేటాయించాలని,డబుల్ బెడ్ రూం ఇండ్లలో అవకాశం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బాలే శంకర్,పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆనందరావు,చిందు కుల సంఘం సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న నిత్యాన్నదాన ట్రస్టుకు లక్ష విరాళం

**వేములవాడ, (ప్రభాతవార్త) :**
వేములవాడ రాజన్న నిత్యాన్నదాన ట్రస్టుకు మహారాష్ట్రలోని నాసిక్ మున్సిపల్ కమిషనర్ చంద్రకాంత్ గూడేవార్ లక్ష విరాళంగా అందజేశారు.



శనివారం కుటుంబ సమేతంగా రాజన్నను దర్శించుకున్న అనంతరం రాజన్న నిత్యాన్నదాన ట్రస్టుకు తాను చైర్మన్‌గా వ్యవహరిస్తున్న పారిజాత్ ఆఫీసర్స్ కోఆపరేటీవ్ హౌసింగ్ సొసైటీ సీవుడ్ ముంబాయ్ పేర 1 లక్ష 1 వేయి, 116 రూపాయల చెక్కును పిఆర్‌వో ఉపాధ్యాయుల చంద్రశేఖర్, పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములుకు అందజేశారు.

## ఈ నెల 21 నుండి 5 రోజుల పాటు శంకర జయంతి ఉత్సవాలు

**వేములవాడ, (ప్రభాతవార్త) :**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి దేవస్థానంలో ఈ నెల 21 నుండి ఐదు రోజుల పాటు శ్రీశ్రీశ్రీ సద్గురు శంకరాచార్యుల జయంతి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో కృష్ణప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా శంకరాచార్యుల వారికి పంచోపనిషత్ ద్వారా అభిషేకం, శంకర భాష్యము, శ్రీబ్రహ్మసూత్ర భాష్యము, శంకర విజయ పురాణ పారాయణం, సాయంత్రం ప్రవచనం, ఉపదేశ సహస్ర గీతాభాష్య పారాయణం, శంకరాచార్య సహస్రనామ పారాయణం, శివగీత శివసహస్ర నామ పారాయణం నిర్వహిస్తారు. చివరి రోజు 25 వతేదీ మంగళవారం నాడు సాయంత్రం సదస్యం, వసంతమాధవ పూజ నిర్వహిస్తారని తెలిపారు.

## చందుర్తిలో పోలీసుల వాహనాల తనిఖీ

**చందుర్తి, (ప్రభాతవార్త) :**



చందుర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఎస్ఐ జిల్లెల్ల రమేష్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ రమేష్ మాట్లాడుతూ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా వాహన తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. నెంబర్ ట్యాంపరింగ్ చేసినట్లయితే కఠినంగా శిక్షిస్తామన్నారు. నెంబర్ ప్లేట్‌లేని వాహనాలకు సీజ్ చేయడం జరుగుతుందన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, వాహనానికి సంబంధించి అన్ని పత్రాలు వెంట ఉంచుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని కోరారు.

## కిషన్‌రావుపేటలో చిరుతల రామాయణ ప్రదర్శన

**వెల్గటూర్,(ప్రభాతవార్త) :**
జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కిషన్‌రావుపేట గ్రామంలో సోమవారం నుండి 4 రోజుల పాటు సంపూర్ణ చిరుతల రామాయణ ప్రదర్శన నిర్వహిస్తున్నారు.గురువులు బొమ్మరవేని రాజేశం ఆధ్వర్యంలో పాత్రదారులు సుమారు నెల రోజుల పాటుగా శిక్షణ పొందారు.రామాయణ ప్రదర్శనకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు శ్రీరామాంజనేయ భక్త మండలి వారు తెలిపారు.ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని వారు కోరారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రానికి అనుమతివ్వాలని ఎమ్మెల్యేను కలిసిన అంతర్గాం గ్రామస్తులు

**జగిత్యాల,(ప్రభాతవార్త) :**
జగిత్యాల రూరల్ మండల అంతర్గాం గ్రామానికి చెందిన శ్రీ మంజునాథ గ్రామైక్య సంఘం సభ్యులు జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌ను ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో కలిసి వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నిర్వహించడానికి అనుమతి ఇప్పించాలని కోరగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోనగిరి నారాయణ,రైతుబంధు సమితి మండల కన్వీనర్ నక్కల రవీందర్‌రెడ్డి,తొలిప్రేమ శ్రీనివాస్,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన గెల్లు శ్రీనివాస్



**జమ్మికుంట, ప్రభాత వార్త:**

తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా హైదరాబాద్ జల విహార్ లో శనివారం మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముఖ్య నేతల సమక్షంలో పదవి బాధ్యతలు స్వీకరించిన గెల్లు శ్రీనివాస్ యాదవ్ ను జమ్మికుంట ప్రజా ప్రతినిధులు, నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శాలువాలతో ఘనంగా సన్మానించారు. విద్యార్థి ఉద్యమ నేతకు మరోకసారి గౌరవం కల్పించిన సిఎం కేసీఆర్ కి ధన్యవాదములు తెలిపారు. కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు బిఆర్ఎస్ పార్టీలో మంచి భవిష్యత్ ఉంటుందని బిఆర్ఎస్ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు రావు, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న కోటి, జమ్మికుంట ఎంపిపి దొడ్డే మమత ప్రసాద్, జమ్మికుంట జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం, పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, టిఆర్ఎస్ పార్టీసీనియర్ నాయకులు పొనగంటి మల్లయ్య, కౌన్సిలర్లు శ్రీపతి నరేష్, బొంగోని వీరన్న, దేశిని రాధా సదానందం, ఎలగందుల స్వరూప, శ్రీహరి, పాతకాల రమేష్, పొనగంటి సారంగం, వైస్ ఎంపిపి తిరుపతి రావు, రైతు సమన్వయ సమితి జిల్లా మెంబర్ కనపర్తి లింగారావు, జమ్మికుంట మండల సర్పంచులు, ఎంపిటిసిలు, బిఆర్ఎస్ నాయకులు మైస మహేందర్, ఒరుగంటి శ్యామ్ రావు, బండి రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు ప్రమాద భీమా చెక్కు అందజేసిన మున్సిపల్ కమీషనర్



**జమ్మికుంట, ప్రభాత వార్త:**

ది గాయత్రి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు, జమ్మికుంట శాఖలో ఖాతాదారుడైన వంతాటి శ్రీనివాస్ ప్రమాదవశాత్తు మృతి చెందగా మృతుని కుటుంబ సభ్యులకు 1 లక్ష రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. మృతునికి ది గాయత్రి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ యందు గల గాయత్రి నిర్భయ సేవింగ్ ఖాతాపై గల ప్రమాద భీమా సౌకర్యం ద్వారా అతని భార్య పంతాటి అరుణకు 1 లక్ష రూపాయల చెక్కును జమ్మికుంట మున్సిపల్ కమీషనర్ బీర్రు శ్రీనివాస్, బ్రాంచ్ మేనేజర్ ఒడ్డుల మహేందర్ ల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా జమ్మికుంట మున్సిపల్ కమీషనర్ బీర్రు శ్రీనివాస్ మాట్లాడుతూ.... ఖాతాదారులకు కనీస డిపాజిట్ తోనే ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తూ పేద, మధ్య తరగతి వినియోగదారులకు ప్రమాద భీమా కల్పిస్తూ వారికి అండగా ఉంటుందని హర్షం వ్యక్తం చేశారు. గాయత్రి బ్యాంక్ వినియోదారుల ఆర్థిక ప్రగతికి సహకారం అందిస్తుందని అభినందించారు. 24 గంటలు ఏటిఎం లలో నగదు అందుబాటులో ఉంచడం ద్వారా జమ్మికుంట పరిసర ప్రాంత ప్రజల నగదు అవసరాలను తీరుస్తుందని అన్నారు. అనంతరం బ్రాంచ్ మేనేజర్ ఒడ్డుల మహేందర్ మాట్లాడుతూ.... వినియోగదారులకు మైక్రో ఏటిఎం, ఏసిపిఎస్ సేవల ద్వారా వినియోగదారులకు చెల్లింపులు చేయడం జరుగుతుందని తక్కువ వడ్డీకీ బంగారు అభరణాలపై గ్రాముకు అత్యధికంగా రూ. 4 వేలతో ఋణాలను కూడా అందిస్తున్నారని తెలిపారు. జమ్మికుంట పరిసర గ్రామాలలో 18 బ్యాంకింగ్ కరస్పాండెంట్లును నియమించారని, తద్వారా పెన్షనర్లు ఇతర ఖాతాదారులు బ్యాంకింగ్ కరస్పాండెంట్ల వద్ద బ్యాంక్ లావాదేవీలను నిర్వహించుకోవచ్చని తెలిపారు. సేవింగ్ ఖాతాలు ప్రారంభించుటకు కావాల్సిన ఫోటో జిరాక్స్ ను బ్యాంక్ యందే ఉచితంగా అందిస్తున్నామని, వ్యాపారస్థులకు వ్యాపార వృద్ధికై ఋణాలను అందిస్తున్నామని వినియోగదారులు ఇట్టి సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు.

# అభాగ్యులకు అండగా తుమ్మనపల్లి

## -- పలువురి కుటుంబాలకు పరామర్శ

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**

బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, నుస్తులాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు అభాగ్యులకు అండగా నిలుస్తున్నాడు. మండలంలోని పొలంపల్లి, తిమ్మాపూర్ గ్రామాల్లో అనారోగ్యంతో బాధపడుతున్న మండపల్లి మల్లేష్, బొర్ర రమ కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారికి అన్ని రకాలుగా వెన్నంటి ఉంటానని ధైర్యం చెప్పి రూ. 10వేల చెక్కును మల్లేశం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పొలంపల్లి ఎంపిటిసి బండారి రమేష్, గ్రామస్థులు శీనన్న యువసేన సభ్యులు పాల్గొన్నారు.

**-- టిబి పేషంట్ కు అండగా....**

మండలంలోని బొర్ర రమ గత కొద్దిరోజులుగా టిబి వ్యాధీతో బాధపడుతుంది. గత 10 సంవత్సరాల క్రితం భర్త కూడా అనారోగ్యంతో మృతి చెందగా ఇద్దరు కుమార్తెలు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. దీంతో



విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, నుస్తులాపూర్ మాజీ సర్పంచ్ తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు శనివారం రమ కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం శీనన్న యువసేన ఆధ్వర్యంలో రమ కుమార్తెల చదువుల కోసం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రమ పరిస్థితి విషమంగా ఉందని, దాతలు ఎవరైనా ఉంటే ఆర్థికంగా సహాయం అందించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట శీనన్న యువసేన సభ్యులు ఉన్నారు.

# అపత్కాలంలో పేద ప్రజలకు అండగా సీఎం సహాయనిధి



**పెగడపల్లి- ప్రభాతవార్త :**

అపత్కాలంలో పేద ప్రజలకు సీఎం సహాయనిధి అండగా నిలుస్తుందని గ్రామ సర్పంచ్ ఇనుగండ్ల కరుణాకర్ రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు లోక మల్లారెడ్డి అన్నారు. మండలంలోని నామాపూర్ గ్రామంలో సీఎం సహాయనిధి నుండి మంజూరైన చెక్కులను శనివారం లబ్దిదారులకు అందజేశారు. నామాపూర్ గ్రామనికి చెందిన దీకొండ లావణ్య రూ.1లక్ష 45 వేయిలు, నమిలికొండ పద్మ రూ.60 వేయిలు, దండవేని లచ్చయ్య రూ.22 వేయిల చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అదేశానుసారం లబ్దిదారులకు చెక్కులు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసీ సభ్యులు చిర్ర రజిత కరుణాకర్, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ రాజు అంజనేయులు, ఉప సర్పంచ్ పెద్ది సంతోష్, నాయకులు ముస్కు గంగారాజం, కటుకం దేవయ్య, భాదినేని తిరుపతి తదితరులు ఉన్నారు.

# వరద కాలువ నీటి మళ్ళింపునకు పైప్ లైన్ మార్గం పనులు ప్రారంభం

**మల్యాల, ప్రభాత వార్త:**



ప్రముఖ పుణ్యక్షేత్రం ఆంజనేయ స్వామి ఆలయంకు శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి అడుగులు పడుతున్నాయి. ఈ మేరకు కొండపైన నీటి వనరుల సమస్య ఉత్పన్నం కాకుండా కొండ కింద సంతోళ్ళ లొద్ది వరకు రూ. 9.37 లక్షల వ్యయంతో వరద కాలువ 81 కిలోమీటర్ రాయి నుండి 1.8 కి.మీ వరకు నీటిని మళ్ళీంచేందుకు గాను శనివారం ఇరిగేషన్ అధికారులు ప్రజా ప్రతినిధులతో కలిసి పైప్‌లైన్ నిర్మాణానికి భూమి చదునుకై జెసిబితో పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మల్యాల జడ్పిటిసి కొండపలకల రామ్‌మోహన్ రావు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు మిట్టపల్లి సుదర్శన్, ముత్యంపేట సర్పంచ్ బద్ధం తిరుపతి రెడ్డి, ఇరిగేషన్ ఈఈ సుధా కిరణ్, డిఈ తిరుపతి పాల్గొన్నారు.

# రోగికి రక్తదానం చేసి ఆదుకున్న యువకుడు

**మల్యాల, ప్రభాత వార్త:**

మల్యాల మండల కేంద్రానికి చెందిన వర్షిని (18) అనే యువతి రక్తహీనత సమస్యతో బాధపడుతూ జగిత్యాలలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేరింది. వైద్యులు ఓ పాజిటివ్ రక్తం అత్యవసరమని తెలపడంతో ఆమె కుటుంబ సభ్యులు మల్యాలలోని చిరంజీవి అభిమాన సంఘం అధ్యక్షులు రామాంజనేయులు ను ఆశ్రయించారు. దీంతో ఆయన మల్యాలకు చెందిన గుండేటి సంతష్ అనే యువకుడికి పరిస్థితిని గురించి రక్తదానం చేయడానికి ఒప్పించాడు. దీంతో శనివారం రోజు సదరు యువకుడు సంతోష్ జగిత్యాల వెళ్ళి ఆసుపత్రిలో రక్తదానం చేసి ఆదుకున్నాడని చిరంజీవి అభిమాన సంఘం అధ్యక్షులు రామాంజనేయులు తెలిపారు.


# రోగికి రక్తదానం చేసి ఆదుకున్న యువకుడు

**మల్యాల, ప్రభాత వార్త:**





మల్యాల మండల కేంద్రానికి చెందిన వర్షిని (18) అనే యువతి రక్తహీనత సమస్యతో బాధపడుతూ జగిత్యాలలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేరింది. వైద్యులు ఓ పాజిటివ్ రక్తం అత్యవసరమని తెలపడంతో ఆమె కుటుంబ సభ్యులు మల్యాలలోని చిరంజీవి అభిమాన సంఘం అధ్యక్షులు రామాంజనేయులు ను ఆశ్రయించారు. దీంతో ఆయన మల్యాలకు చెందిన గుండేటి సంతష్ అనే యువకుడికి పరిస్థితిని గురించి రక్తదానం చేయడానికి ఒప్పించాడు. దీంతో శనివారం రోజు సదరు యువకుడు సంతోష్ జగిత్యాల వెళ్ళి ఆసుపత్రిలో రక్తదానం చేసి ఆదుకున్నాడని చిరంజీవి అభిమాన సంఘం అధ్యక్షులు రామాంజనేయులు తెలిపారు.

# ఓదెల రైల్వే స్టేషన్ లో కంప్యూటర్ రిజర్వేషన్ పలు అభివృద్ధి పై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి వినతి

**ఓదెల, ప్రభాత వార్త:** హైదరాబాద్ లోని బర్కత్పురా సిటి బిజెపి ఆఫీస్‌లో కేంద్ర పర్యాటక సాంస్కృతిక మంత్రి జి. కిషన్ రెడ్డికి ఓదెల రైల్వే స్టేషన్ అభివృద్ధి కొరకు వినతి పత్రాన్ని తాటికొండ కృష్ణమాచారి అందజేశారు. పెద్దపల్లి జిల్లాలోని అతిపెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబిక మల్లిఖార్జున స్వామి దేవాలయానికి భక్తులు వివిధ రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో వచ్చి స్వామివారిని దర్శించుకుంటారని, అలాగే ఓదెల మండల కేంద్రం ప్రజల భక్తుల సౌకర్యం కొరకు ఓదెల రైల్వే స్టేషన్ ను అమృత భారత స్టేషన్, స్కీమ్ లో భాగంగా ఓదెల రైల్వే స్టేషన్‌లో టికెట్స్, కంప్యూటర్ రిజర్వేషన్, లూప్లైన్, ఫ్లైఓవర్ పలు అంశాల పైన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి వివరించి వారికి వినతి పత్రం అందజేసినట్లు తాటికొండ కృష్ణమాచారి ఒక ప్రకటన లో తెలిపారు.



# చట్టం ఎవరికి చుట్టం కాదు

మొదటి పేజి తరువాయి..

అనంతరం ఆయన మాట్లాడుతూ... హుజూరాబాద్ ప్రజలు ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను ఓడించి కెసిఆర్ అహంకారానికి గోరి కట్టిన తర్వాత ఈ ప్రాంత ప్రజలపై కక్ష తీర్చుకుంటున్నారని ఆరోపించారు. మానేరు నది చెరబట్టి ఇసుకను దోసుకుపోతున్నారని తెలిపారు. ఆ వాగు ఎండగొట్టి రైతులపై కక్ష సాధిస్తున్నారని, రోడ్ల మీద 50 టన్నుల ఇసుక టిప్పర్లు తిప్పి రోడ్లను నాశనం చేస్తున్నారని అన్నారు. ఈ ప్రాంత ప్రజలు మాకు ఓట్లు వేయలేదు బిజెపి ఓట్లు వేశారని ప్రజల మీద, ప్రజాప్రతినిధిలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు కొంత మంది పోలీస్ అధికారులు నాయకులకు బానిసలుగా మారి ప్రజలు, ప్రజాప్రతినిధులను ఇబ్బంది పెడుతున్నారన్నారు. కెసిఆర్ ఒక శాడిస్టులాగా తెలంగాణ ప్రజల మీద దౌర్జన్యం చేస్తూ హక్కులను హరిస్తున్నారని పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్లను కేంద్రంగా చేర్చుకొని ప్రతిపక్ష నాయకుల మీద, కార్యకర్తల మీద కేసులు పెట్టడమే కాకుండా పోలీసులతో కొట్టిస్తున్నారన్నారు. అనేక రకాల దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని తెలిపారు. కెసిఆర్ ప్రభుత్వానికి పోయేకాలం వచ్చిందని అన్నారు. వారి దౌర్జన్యాలు, చిల్లర వేషాలు చెల్లవని, ఈ ప్రాంతం చైతన్యవంతమైన ప్రాంతమని, ఎప్పుడు ఎవరికి, ఎప్పుడు, ఎలా బుద్ధి చెప్తారని అన్నారు. అక్రమ కేసులు, క్యాకర్తల మీద దౌర్జన్యాలు అపకపోతే ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. చెల్పూర్ సర్పంచ్ మహేందర్ మీద అక్రమ కేసులు పెట్టారని ఆయన ఆరోపించారు. గ్రామ పంచాయితీలో తీర్మాణం చేసి డబ్బా తొలగిస్తే అకారణంగా పోలీసులు తీసుకెళ్ళి అర్ధరాత్రి కొట్టారని తెలిపారు. ఆ సిఐ సంగతి చూస్తామని హెచ్చరించారు. సిఐని సస్పెండ్ చేసేంతవరకు వదలిపెట్టేది లేదని, కెసిఆర్ ప్రభుత్వం 2023 వరకే ఉంటుందని, ఆ తర్వాత ఉద్యోగం ఎక్కడా చేస్తారో చూస్తామన్నారు.



సిఐపై మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. కెసిఆర్‌కు ముఖ్యమంత్రి పదవిలో ఉన్న ప్రశాంతత లేని జీవితమని, అతి తక్కువ కాలంలో అతి ఎక్కువ దోచుకున్న వ్యక్తి అని అన్నరు. ప్రజల ఆస్తులను దోచుకొని లక్షల కోట్లకు పడగలెత్తి అక్రమాస్తులతో దేశంలో రాజకీయాలు చేసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. తాత్కాలికంగా తప్పించుకోవచ్చు కానీ, దీర్ఘకాలంగా తప్పించుకోలేరని అన్నారు. చట్టం ముందు అందరూ సమానమేనని తెలిపారు. కెసిఆర్ అక్రమాలను, దుర్మార్గాలను, దోపిడిని అక్రమ సంపాదనను బొంద పెట్టడమే లక్ష్యంగా పని చేస్తామని తెలిపారు. ఆయన వెంట బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, జూపాక సింగిల్ విండో అధ్యక్షుడు శ్యాంసుందర్‌రెడ్డి, సంపత్‌రావు, పోతుల సంజీవ్, దేవేందర్‌రావు, చైతన్యరెడ్డి, అంకతి వాసు పాల్గొన్నారు.

# వీధి విక్రయ జోన్లను త్వరితగతిన పూర్తి చేయాలి





## - అదనపు కలెక్టర్ గరీమా అగర్వాల్

**కరీంనగర్ ప్రభాతవార్త:** వీధి విక్రయ జోన్‌లను నిర్ణీత సమయంలోగా పూర్తిచేయాలని అదనపు కలెక్టర్ గరీమ అగర్వాల్ అధికారులను ఆదేశించారు. శనివారం కరీంనగర్ పట్టణంలోని శాతవాహన యూనివర్సిటీ, ప్రభుత్వ సివిల్ ఆసుపత్రి వద్ద నిర్మిస్తున్న వీధి విక్రయ జోన్లను ఆమె సందర్శించి నిర్మాణ పనులను నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేయాలని, ఇంజనీరింగ్ అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ట్రైని కలెక్టర్ లెనిన్ వాత్సల్ టోప్పో, పిడి మెప్మా బి రవీందర్, మున్సిపాల్ కమిషనర్ సేవా ఇస్లావత్, ఈఈ, డిసిపి, కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# చట్టాలపై అందరికి అవగాహన ఉండాలి

## - హక్కులతో పాటు బాధ్యతలు కూడా ఉంటాయి
## - సీనియర్ సివిల్ జడ్జీ బి.సుజయ్



**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** కొత్తపల్లి మండలంలోని ఢిల్లీ డిఫెన్స అకాడమీ అండ్ జూనియర్ కాలేజ్‌లో శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కరీంనగర్ జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సీనియర్ సివిల్ జడ్జీ బి.సుజయ్ పాల్గొని ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి అని తెలియజేశారు. హక్కులతో పాటు బాధ్యతలు కూడా ఉంటాయని, అందరు జాగ్రత్తగా ఉండాలి అని అన్నారు. మంచి లక్ష్యం ఏర్పాటు చేసుకొని ముందుకు వెళ్లాలని చెడు అలవాట్లకు, సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని సూచించారు. ఆపద సమయంలో ఈ ఉచిత న్యాయ సేవా అధికారాన్ని ఉపయోగించుకోవచ్చునని, పిల్లలకి ఏదైనా ఆపద ఉంటే బాలల రక్షణ, సంరక్షణ కోసం 24 గంటలు అందుబాటులో ఉండే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ఉచిత నెంబర్‌కు ఫోన్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ 1098 జిల్లా కో ఆర్డినేటర్ ఆవుల సంపత్ యాదవ్, న్యాయవాదులు ఏ.శ్రీనివాస్, టి.మహేష్, టీమ్ మెంబర్ నరేంద్ర, కళాశాల చైర్మన్ సతీష్‌రెడ్డి, ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# ఫోర్టిఫైడ్ రైస్ రక్తహీనతను నివారిస్తుంది

## - జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** రేషన్ షాపుల్లో ఈ నెల నుండి పంపిణి చేస్తున్న ఫోర్టిఫైడ్ రైస్ ప్రజల ఆరోగ్యానికి అన్ని విధాలుగా మేలు చేస్తుందని జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ తెలిపారు. శనివారం కలెక్టర్ అదనపు కలెక్టర్ ఫోర్డిఫైడ్ రైస్ వాల్ పోస్టర్లును అవిష్కరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నిరుపేదల్లో రక్తహీనత పిల్లలో ఎదుగుదల లోపానికి చెక్ పెట్టేందుకు బృహత్తర కార్యక్రమం శ్రీకారం చుట్టిందన్నారు. ప్రజా పంపిణిలో భాగంగా వినియోగదారులకు అందిస్తున్న సాధారణ రేషన్ బియ్యం బదులు పోషకాలు గల బలవర్ధక బియ్యం పంపిణి చేపడుతుందన్నారు. గతేడాది నుండి మొదటి పేజ్‌లో కుమ్రంభీం ఆసిపాబాద్, భద్రాది కొత్త గూడెం, జయశంకర్ భూపాలపల్లి, అదిలాబాద్ ప్రయోగాత్మకంగా చేపట్టిన కార్యక్రమం సత్ఫలితాలు ఇవ్వగా నెల నుండి రాజన్న సిరిసిల్ల మరో 7 జిల్లాలో రేషన్ షాపుల ద్వారా పేద ప్రజలకు పంపిణి చేస్తుందన్నారు. ఫోర్టిఫైడ్ రైస్ బహిరంగ మార్కెట్‌లో ఒక్కో కిలోకు 65 ఉంటుందన్నారు. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ప్రభుత్వం మొత్తాన్ని భరించి ప్రజలకు అందిస్తుందన్నారు. ఫోర్టిఫైడ్ రైస్ ప్రజలకు అవగాహన కల్పించలని జిల్లాలోని ఎమ్మార్వోలకు దిశ నిర్దేశం చేయడం జరిగిన్నారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల మేనేజర్ జితేంద్ర ప్రసాద్, జిల్లా పౌరసంబందాల అధికారి మామిండ్ల దశరథం పాల్గొన్నారు.

# జగిత్యాలలో డబుల్ బెడ్ రూం నిర్మాణం రాష్ట్రానికి తలమానికం



## - జగిత్యాల పట్టణ పేద ప్రజల కల నెరవేరుతుంది
## - త్వరలో డబుల్ బెడ్ రూంలో అందజేస్తాం - జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాలలో నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూం ఇండ్లు తెలంగాణ రాష్ట్రానికే తలమానికమని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న నూకపల్లి డబుల్ బెడ్ రూం ఇండ్లను, నాయకులు అధికారులతో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్. అనంతరం జగిత్యాలలో నిర్మిస్తున్న అమరవీరుల స్థూపాన్ని పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల పట్టణ నిరుపేద ప్రజల చిరకాల కోరిక డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణమని ముఖ్యమంత్రి కవిత, కెటిఆర్, ప్రశాంత్ రెడ్డి, ఈశ్వర్ సహకారంతో నూకపల్లిలోని 4520 డబుల్ బెడ్ రూం నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. అని కొన్ని పూర్తయ్యాయని అన్నారు. డబుల్ బెడ్ రూం ఇండ్లు రాష్ట్రానికే తలమానికమని, లక్ష జనాభా ఉన్న ఏ పట్టణంలో కూడా ఇంత పెద్ద మొత్తంలో డబుల్ బెడ్ రూం



నిర్మాణాలు జరగడం లేదని, దాదాపు 20 వేల మంది ఆత్మగౌరవంతో ఉండాలనే ఇండ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని అన్నారు. బడుగు బలహీనవర్గాలకు, దళిత, మైనార్టీ వర్గాలకు, బిసిలకు, ఇతరులకు అతి త్వరలోనే ఈ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఏలాంటి పైరవీలు లేకుండా పారదర్శకంగా అందుతాయని, త్వరలోనే డబుల్ బెడ్ రూం ఇండ్లను అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ డా.నరేష్, డిఈలు మిలింద్, రాజేశ్వర్, పట్టణ యూత్ అధ్యక్షులు గిరి.వంశీబాబు, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.